News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :213 | ఖమ్మం | సోమవారం, సెప్టెంబర్ 7, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# వాడీవేడిగా అసెంబ్లీ



- నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు
- రాష్ట్ర రాజకీయాల్లో వేడిని రాజేసే అవకాశం!
- సోమవారం నుంచి తెలంగాణ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ప్రారంభం
- అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- కీలక అంశాలపై సభలో చర్చ జరిగే అవకాశం

హైదరాబాద్

తెలంగాణ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఉదయం పది గంటలకు ఉభయసభలు మొదలవుతాయి. ఇప్పటికే సమావేశాల నిర్వహణకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. పోలీసు యంత్రాంగంతో పాటు ప్రభుత్వ యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంతంగా జరిగేట్లు చర్యలు తీసుకుంది. ఈసారి సమావేశాలు వాడీవేడిగా జరిగే అవకాశాలు ఉన్నాయి . ప్రజా సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ఉద్యోగుల సమస్యలు, సాగునీరు, రైతు సమస్యలు వంటి అంశాలను సభలో ప్రస్తావించేందుకు ప్రతిపక్షాలు

వివరాలు 2లో..

## కుప్పకూలిన హాస్టల్ భవనం

- ఐదుగురు మృతి- శిథిలాల కింద పలువురు-
- అమిత్ షా గోవా పర్యటన రద్దు
- ఢిల్లీ ఆర్‌కేపురంలోని సత్యనికేతన్ ప్రాంతంలో కూలిన హాస్టల్ భవనం
- సహాయ చర్యల్లో పాల్గొన్న పోలీసులు, ఫైర్ సిబ్బంది, డీడీఎంఏ, ఎన్‌డీఆర్ఎఫ్





## ఐరాస వరల్డ్ మ్యాప్‌లో జమ్మూకశ్మీర్, లద్దాఖ్

- భారత్ అధికారిక పటాల ప్రకారమే ఉండాలి
- జమ్మూకశ్మీర్, లద్దాఖ్‌ను భారత అధికారిక పటం ప్రకారమే చూపాలని భారత్ స్పష్టీకరణ
- తప్పుడు లేదా తప్పుదోవ పట్టించే చిత్రణ తమకు ఆమోదయోగ్యం కాదని వెల్లడి

## బీఆర్ఎస్ నాయకత్వం దిశానిర్దేశం కోల్పోయింది



- ధర్నాలు మాని అసెంబ్లీకి రండి.. సమాధానం చెప్పేందుకు మేం సిద్ధం: శ్రీధర్‌బాబు
- ఎన్నికల్లో ఇచ్చిన ప్రతిఒక్క హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుంటోందని వెల్లడి
- బీఆర్ఎస్ పాలనలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని విమర్శ

## పక్కా ప్లాన్‌తో డ్రగ్స్ నివారణ

- డ్రగ్స్ రహిత భారత్‌తోనే 'వికసిత్ భారత్' కల సాకారం
- 2029 నాటికి దేశాన్ని పూర్తిగా డ్రగ్స్ రహితంగా మార్చడమే లక్ష్యం!
- "2047 నాటికి మాదకద్రవ్యాలు లేని యువశక్తి వికసిత్ భారత్‌ను ముందుకు నడిపించాలనేది ప్రధాని మోదీ లక్ష్యం
- 2029 నాటికి డ్రగ్స్ రహిత భారతదేశమే లక్ష్యం : కేంద్ర హోంమంత్రి అమిత్ షా



## వికసిత్ భారత్ లక్ష్య సాధనకు ఐక్యత అవసరం

- హైదరాబాద్‌లో 'అహింసా స్థూపం'..
- ఆవిష్కరించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి
- హైదరాబాద్ మియాపూర్‌లో 'అహింసా స్థూపం' ఏర్పాటు
- అహింస బలహీనత కాదని, అదొక గొప్ప బలమని కిషన్ రెడ్డి వ్యాఖ్య
- స్థూపం ఏర్పాటులో చొరవ తీసుకున్న జైన మహిళలను కొనియాడిన కేంద్రమంత్రి
- సాంకేతికతతో పాటు సాంస్కృతిక విలువలను కాపాడుకోవాలని యువతకు హితవు



హైదరాబాద్

కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ఆదివారం హైదరాబాద్‌లోని మియాపూర్‌లో 'అహింసా స్థూపం' ఆవిష్కరించారు. శాంతి, అహింస అనే గొప్ప సందేశాన్ని సమాజంలో మరింత బలంగా చాటిచెప్పేందుకు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ, ఇది కేవలం ఒక కట్టడం ఆవిష్కరణ కాదని, శాంతి, అహింస వంటి కాలాతీతమైన సిద్ధాంతాలను పరిరక్షించి, భవిష్యత్ తరాలకు అందించే గొప్ప ప్రయత్నమని స్పష్టం చేశారు.

వివరాలు 2లో..



## విద్యార్థుల గొంతు వినండి

- లేదంటే 'ఛత్రోం కీ గూంజ్' తీవ్రమవుతుంది: రాహుల్
- మహారాష్ట్రలో వేలాది మంది విద్యార్థుల నిరసనలపై రాహుల్ గాంధీ స్పందన
- పేపర్ లీకులు, నిలిచిపోయిన నియామకాలపై ప్రభుత్వాన్ని నిలదీత
- ఎంపీఎస్సీ విశ్వసనీయతను దెబ్బతీశారంటూ బీజేపీ ప్రభుత్వంపై ఆరోపణ

# ఉభయసభల్లో ఎండగట్టాలి

- కాంగ్రెస్‌ది థర్డ్ క్లాస్ పాలన
- ప్రభుత్వంపై గట్టిగా పోరాడాలి
- కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన డిజాస్టర్, అట్టర్ ఫ్లాప్
- ఎర్రవల్లిలో మాజీ సీఎం కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ శాసనసభాపక్ష సమావేశం
- హాజరైన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు
- బీఆర్ఎస్ కార్యాచరణపై ఎమ్మెల్యేలకు కేసీఆర్ దిశానిర్దేశం



హైదరాబాద్

కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన డిజాస్టర్, అట్టర్ ఫ్లాప్ అని మాజీ సీఎం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ విమర్శించారు. కేసీఆర్ అధ్యక్షతన సిద్ధిపేట జిల్లా ఎర్రవల్లిలో ఆ పార్టీ శాసనసభాపక్ష (బీఆర్ఎస్ఎల్పీ) సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు, పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై బీఆర్ఎస్ నేతలతో ఆయన చర్చించారు. బీఆర్ఎస్ కార్యాచరణపై ఎమ్మెల్యేలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు.

కృష్ణా, గోదావరి నదీ జలాల అంశంపై ఉధృతమైన పోరాటం చేయాలని బీఆర్ఎస్ సభ్యులకు కేసీఆర్ సూచించారు. ఉద్దేశపూర్వకంగా రైతులకు సాగునీరు ఇవ్వకుండా ప్రభుత్వం గోస పెడుతోందని, రాజకీయాల కోసం అద్భుతమైన కాళేశ్వరం ప్రాజెక్టును పడావు పెట్టారని విమర్శించారు. ప్రాజెక్టుల పంపులు ఎందుకు ఆన్ చేయడం లేదని ప్రశ్నించారు. కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుల దగ్గరకు వెళ్దామని అన్నారు. అసెంబ్లీ,

వివరాలు 2లో..



## ఈ సమస్యల గురించి మాట్లాడరేం!

- అందనంత దూరంలో మీరు
- అందుకే ప్రచారాలు అవసరం
- మోదీపై ఖర్గే విమర్శలు
- ప్రధాని మోదీ 'యాంగ్రీ అంకుల్' వ్యాఖ్యలపై మల్లికార్జున ఖర్గే స్ట్రాంగ్ కౌంటర్

# ఉభయసభల్లో ఎండగట్టాలి

-మొదటిపేజీ తరువాయి

కౌన్సిల్ సమావేశాల్లో ప్రభుత్వంపై గట్టిగా పోరాడాలని ఆదేశించారు. సమావేశంలో తన గురించి ఎక్కువ మాట్లాడే ప్రయత్నం చేస్తారని, పట్టించుకోకూడదని పేర్కొన్నారు.

**అసెంబ్లీకి రావాలని ధర్నాలు చేస్తున్నారు**

తమ ప్రభుత్వం పోవడం ఖాయమని కాంగ్రెస్ నేతలకు అర్థమైందన్న కేసీఆర్, అందువల్లనే అడ్డగోలు దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. పాలన చేతకాకే సీఎం రేవంత్ రెడ్డి అభ్యంతరకరంగా మాట్లాడుతున్నారని, అలాంటి వారితో చర్చలకు అసెంబ్లీకి రావాలా అని నిలదీశారు. తన చావు కోరుతూ పదేపదే స్పీచ్‌లు ఇస్తున్నారని, అసెంబ్లీకి రావాలని ధర్నాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

అసెంబ్లీ సమావేశాలకు అందరూ తప్పకుండా హాజరుకావాలని, శాసనసభ, మండలిలో జరిగే ప్రతి చర్చలో పాల్గొనాలని బీఆర్ఎస్ సభ్యులకు కేసీఆర్ తెలిపారు. అసెంబ్లీ సమావేశాలను ఎవరూ తేలిగ్గా తీసుకోవద్దని సూచించారు. కాంగ్రెస్, బీజేపీ విధానాలను ఉభయసభల్లో ఎండగట్టాలని, స్పీకర్ పక్షపాత ధోరణి, అప్రజాస్వామిక విధానాలు ఎండగట్టాలని, ఉభయసభల్లో ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయాలని ఆదేశించారు. అసెంబ్లీలో ప్రజల అజెండానే బీఆర్ఎస్ అజెండాగా ఉండాలని స్పష్టం చేశారు.

**సర్కారుపై సత్తా చూపాలి**

సీఎంతో పాటు కాంగ్రెస్ విధానాలు, పనితీరును ఎండగట్టాలని కేసీఆర్ ఆదేశించారు. భూదందాలు, భూమాఫియా కొనసాగుతోందని, భూములను నిషేధిత జాబితాలో ఎందుకు చేర్చారు? ప్రశ్నించారు. ప్రభుత్వ చర్యల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సర్కారు వైఖరిని అసెంబ్లీ సమావేశాల్లో నిలదీయాలని, కాంగ్రెస్, బీజేపీ వైఖరిని ప్రజలకు వివరించాలని సూచించారు. బీజేపీ తెలంగాణకు చేసింది, చేస్తోంది శూన్యమని విమర్శించారు. దిల్లీలో జెన్ జీ ఆందోళన ప్రభావం బీజేపీపై పడిందని, అధిగమించేందుకు నియోజకవర్గాల పునర్విభజన చేస్తారన్నారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ పోరాడితే ప్రభుత్వం డిఫెన్స్‌లో పడేలా ఉండాలన్నారు. మండలిలో మెజార్టీ ఉందని, సర్కారుపై సత్తా చూపాలని, తిట్లనే నమ్ముకునే వారుండే సభకు వెళ్లనక్కర్లేదని చాలా మంది చెప్పారని కేసీఆర్? వెల్లడించారు.

**అవిశ్వాస తీర్మానానికి వెనకాడం**

ఈ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్న హరీశ్‌రావు కాళేశ్వరంపై శాసనసభలో మాట్లాడాలని




నిర్ణయించుకున్నామని తెలిపారు. కాళేశ్వరం, రంగారెడ్డి ప్రాజెక్టుల విషయంలో కేసీఆర్ ప్రత్యక్ష కార్యాచరణ ఉంటుందని, త్వరలో లక్షలాది మందితో కేసీఆర్ ప్రత్యక్ష కార్యాచరణ చేస్తారని పేర్కొన్నారు. అన్ని విషయాల్లో విఫలమైనవారే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బూతులు తిడుతున్న సభకు కేసీఆర్ రానక్కర్లేదని తామంతా చెప్పామని, తగిన సమయం ఇవ్వకపోతే స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానానికి వెనకాడమని హెచ్చరించారు. నెలపాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని బీఏసీలో డిమాండ్ చేస్తామని స్పష్టం చేశారు. సభలో తమకు మాట్లాడే అవకాశం ఇవ్వాలని స్పీకర్‌ను అడుగుతామని, కాంగ్రెస్ పార్టీ ద్రోహాలు, 22ఏ అంశంపై అసెంబ్లీలో నిలదీస్తామని పేర్కొన్నారు.

**త్వరలో పాదయాత్ర చేస్తా**

కాంగ్రెస్‌ది థర్డ్ క్లాస్ పాలన అని చెప్పారు. కాంగ్రెస్‌కు నూకలు చెల్లాయని అర్థమైపోయిందని, అందుకే ఆ పార్టీ నేతలు దోపిడీ చేస్తున్నారని తెలిపారు. అసెంబ్లీ సమావేశాలకు అందరూ తప్పకుండా హాజరుకావాలని చెప్పారు.

"త్వరలో పాదయాత్ర చేస్తాను. నేను అసెంబ్లీకి రావాలో, వద్దో మీరే చెప్పండి. శాసనసభ, శాసన మండలిలో జరిగే ప్రతి చర్చలో మాట్లాడాలి. స్పీకర్ పక్షపాత వైఖరి చూపిస్తే ఎండగట్టాలి. ప్రతిపక్షంలో ఉన్న మనకు సంఖ్యాబలమే ముఖ్యం. ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉంది. ఆ విషయం అసెంబ్లీలో చెప్పే బాధ్యత ప్రతిపక్ష ఎమ్మెల్యే లుగా తీసుకోవాలి. ఉభయ సభలలో ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయాలి. పాలన చేతగాక బూతులు మాట్లాడుతున్నారు" అని కేసీఆర్ అన్నారు.

**ప్రాజెక్టుల దగ్గరికి వెళ్దాం**

త్వరలో లక్ష మందితో కలిసి కాళేశ్వరం, పాలమూరు ఎత్తిపోతలు ప్రాజెక్టుల దగ్గరికి వెళ్దామని కేసీఆర్ చెప్పారు. "ఆ బూతుల వీరుడు చర్చలకు అసెంబ్లీకి రమ్మంటున్నారు.. అవసరమా..? నా చావు కోరుతూ పదేపదే స్పీచులు.. అసెంబ్లీకి రావాలని ధర్నాలు. ఉభయ సభల్లో ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయాలి. అసెంబ్లీలో ప్రజల అజండానే బీఆర్ఎస్ అజెడాగా ఉండాలి. రేవంత్ రెడ్డి బయట, అసెంబ్లీలో చిల్లర బూతు మాటలు మాటాడుతు న్నాడు. పాలన చాతకాకే రేవంత్ బూతుపురాణం. కాంగ్రెస్ ది థర్డ్ క్లాస్ పాలన" అని కేసీఆర్ చెప్పారు. కాగా, సోమవారం నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అసెంబ్లీలో ఏయే అంశాలపై ప్రశ్నించాలన్న అంశాలపై కూడా చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ హామీలు, పెండింగ్ పథకాలు వంటి అంశాలపై ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ అసెంబ్లీలో నిలదీసే అవకాశం ఉంది" అని కేసీఆర్ అన్నారు.

# ప్రయాణికులకు గుడ్ న్యూస్

# మెట్రో-ఆర్టీసీ ప్రయాణానికి ఉమ్మడి పాస్

హైదరాబాద్ నగరంలో మెట్రో రైల్, ఆర్టీసీ బస్సు ప్రయాణానికి ఉమ్మడి పాస్?ను వెంటనే ప్రవేశపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. ప్రజలకు సౌలభ్యంగా ఉండేలా నెలవారీ, రోజువారీ పాస్ లను జారీ చేయడానికి ఏర్పాట్లు చేయాలని మెట్రో, ఆర్టీసీ అధికారులకు స్పష్టం చేశారు. బేగంపేట్ మెట్రో రైల్ భవన్?లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇవాళ హెచ్ఎంఆర్ఎల్, టీజీఎస్ఆర్టీసీ, విద్యుత్ శాఖ, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ శాఖలతో సమన్వయ సమావేశం నిర్వహించారు.

**విస్తరణ పనులు వేగవంతం చేయాలి**

హెచ్ఎంఆర్ఎల్ ఎండీ సర్ఫరాజ్ అహ్మద్, మెట్రో అదనపు ఎండీ అజిత్ రెడ్డి, జాయింట్ ఎండీ శివేంద్ర ప్రతాప్ ఇప్పటి వరకు హైదరాబాద్ మెట్రో మొదటి, రెండవ దశల్లో చేపట్టిన వివిధ చర్యలను సీఎస్?కు వివరించారు. పాతనగరంలో (ఓల్డ్ సిటీ) 7.5 కిలోమీటర్ల మెట్రో కారిడార్ కోసం రోడ్ విస్తరణ పనుల తాజా స్థితిగతులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అడిగి తెలుసుకున్నారు. జనరల్ కన్సల్టెన్సీ నియామకానికి సంబంధించిన టెండర్ల ప్రక్రియ ప్రస్తుత స్థితిని అధికారులు వివరించారు. విస్తరణ పనులు వేగవంతం చేయాలని, త్వరితగతిన మెట్రో పనులు ప్రారంభం కావాలని సీఎస్ ఆదేశించారు.

**వెంటనే పాస్‌ల విధానాన్ని అమలు చేయాలి**

అనంతరం సీఎస్ సంజయ్ జాజు బేగంపేట్ నుంచి పారడైజ్ వరకు మెట్రో రైల్?లో ప్రయాణించారు. ఆయనతో పాటు ఎండీ సర్ఫరాజ్ అహ్మద్, అదనపు ఎండీ అజిత్ రెడ్డి కూడా ప్రయాణం చేశారు. స్టేషన్లలో వాణిజ్య సముదాయాలను, పార్కింగ్ స్థలాలను అయన పరిశీలించి, వాటిని మరింత అభివృద్ధి చేయడానికి తగు సూచనలు చేశారు. ప్రయాణికులకు అందుతున్న సేవలను పరిశీలించారు. మెట్రో ఆర్టీసీ ప్రయాణీకులకు ఉమ్మడి పాస్ జారీ చేయడానికి సాంకేతికపరంగా సిద్ధంగా ఉన్నామని ఆదేశించిన తక్షణమే అమలు చేయడానికి ఏర్పాట్లు పూర్తి చేశామని, ఎల్ అండ్ టీ, హైదరాబాద్ మెట్రో రైల్, ఆర్టీసీ అధికారులు స్పష్టం చేశారు. ఉమ్మడి చార్జీలను త్వరితగతిన ఖరారు చేసి వెంటనే పాస్?ల




విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశించారు.

**ఎలివేటెడ్ కారిడార్లను పరిశీలించిన సీఎస్**

ప్యారడైజ్ జంక్షన్ వద్ద ఉన్న ఎలివేటెడ్ కారిడార్, ఓఆర్ఆర్ జంక్షన్ వరకు ఎస్‌హెచ్-1 (రాజీవ్ రహదారి)పై ప్రతిపాదిత ఎలివేటెడ్ కారిడార్‌లు అందుబాటులోకి వస్తే ప్యారడైజ్, సికింద్రాబాద్, బొల్లారం, గన్‌రాక్ ఎన్‌క్లేవ్, శామీర్‌పేట్ తదితర ప్రాంతాల మధ్య రవాణా కనెక్టివిటీ మరింత మెరుగుపడుతుందని సంజయ్ జాజు పేర్కొన్నారు. ఉత్తర హైదరాబాద్ ప్రాంతం నుంచి ఓఆర్ఆర్?కు వేగవంతమైన అనుసంధానం ఏర్పడటంతో పాటు, ప్రధాన రహదారులపై ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ఈ కారిడార్లు దోహదపడతాయన్నారు. ప్యారడైజ్ జంక్షన్ వద్ద ప్రతిపాదిత ఎలివేటెడ్ కారిడార్లను సీఎస్ పరిశీలించారు. సర్ఫరాజ్ అహ్మద్ ఇతర ఉన్నతాధికారులతో కలిసి ప్రతిపాదిత కారిడార్ల అలైన్‌మెంట్, కనెక్టివిటీ, భూసేకరణ, మౌలిక వసతుల అవసరాలను ఆయన పరిశీలించారు.

**కారిడార్‌లను సమగ్రంగా అభివృద్ధి చేయాలి**

ప్యారడైజ్ జంక్షన్ నుంచి డెయిరీ ఫార్మ్ రోడ్ వరకు ఎన్‌హెచ్-44పై, ప్యారడైజ్ నుంచి బొల్లారం, గన్‌రాక్ ఎన్‌క్లేవ్, శామీర్‌పేట్ మీదుగా ఓ.ఆర్.ఆర్ జంక్షన్ వరకు ఎస్‌హెచ్-1 (రాజీవ్ రహదారి)పై ప్రతిపాదిత ఎలివేటెడ్ కారిడార్‌లకు సంబంధించిన ప్రణాళికలను అధికారులు సంజయ్ జాజుకు వివరించారు. ప్రత్యేకించి సికింద్రాబాద్--బొల్లారం-శామీర్‌పేట్ మార్గంలో పెరుగుతున్న వాహన రద్దీని దృష్టిలో ఉంచుకుని, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా కారిడార్‌లను సమగ్రంగా అభివృద్ధి చేయాలని సీఎస్ అధికారులకు స్పష్టం చేశారు.

ఈ కారిడార్లతో ప్యారడైజ్, బొల్లారం, గన్‌రాక్ ఎన్‌క్లేవ్, శామీర్‌పేట్ పరిసర ప్రాంతాల్లో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని తగ్గించడంతో పాటు, ప్రయాణ సమయాన్ని తగ్గించవచ్చున్నారు. ప్రాజెక్టు అమలులో భూసేకరణ, యుటిలిటీల మార్పిడి, వివిధ శాఖల మధ్య సమన్వయం, అవసరమైన అనుమతులు తదితర అంశాలను వేగంగా పరిష్కరించాలని సీఎస్ అధికారులను ఆదేశించారు. భవిష్యత్ ట్రాఫిక్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఎలివేటెడ్ కారిడార్లతో పాటు మెట్రో రైలు, ప్రధాన రహదారులు, ఓఆర్ఆర్ మధ్య మెరుగైన అనుసంధానం ఏర్పడేలా సమన్వయంతో చర్యలు చేపట్టాలని సీఎస్ సూచించారు.

## బీఆర్ఎస్ నాయకత్వం దిశానిర్దేశం కోల్పోయింది

తెలంగాణలో ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకత్వం పూర్తిగా దిశానిర్దేశం కోల్పోయి పక్కదారి పడుతోందని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు విమర్శించారు. రోడ్లపై అనవసర ధర్నాలు, మీడియా ముందు మాట్లాడటం మాని నేరుగా అసెంబ్లీ సమావేశాలకు వచ్చి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే తాము ప్రతీదానికీ సమాధానం చెబుతామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత జవాబుదారీతనంతో పనిచేస్తోందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నిలబెట్టుకుంటోందని ఆయన స్పష్టం చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఏ ఒక్కరికీ కొత్తగా రేషన్ కార్డులు ఇవ్వలేకపోయారని, కానీ తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే పార్టీలతో సంబంధం లేకుండా అర్హులందరికీ రేషన్ కార్డులతో పాటు ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేస్తోందని గుర్తుచేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళల ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాన్ని బీఆర్ఎస్, బీజేపీ నేతల కుటుంబ సభ్యులు కూడా వినియోగించుకోవడం లేదా? అని శ్రీధర్‌బాబు నిలదీశారు. బీఆర్ఎస్, బీజేపీలు కావాలనే కాంగ్రెస్‌పై విషం చిమ్ముతున్నాయని, ఈ దుష్ప్రచారాన్ని తెలంగాణ ప్రజలు తిప్పి కొడతారని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్వయంగా అసెంబ్లీకి వచ్చి చర్చల్లో పాల్గొనాలని హితవు పలికారు. రేవంత్ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్న కేటీఆర్, హరీశ్‌రావులు.. గతంలో వారి ప్రభుత్వ హయాంలో ఇవే హామీలపై కేసీఆర్‌ను ఎందుకు ప్రశ్నించలేకపోయారని మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతలు ఇప్పటికైనా వైఖరి మార్చుకోకపోతే, భవిష్యత్తులోనూ వీధుల్లోనే మిగిలిపోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

## వాడీవేడిగా అసెంబ్లీ

-మొదటిపేజీ తరువాయి

సిద్ధమవుతున్నాయి. మరోవైపు ప్రభుత్వం కూడా ప్రతిపక్షాల ప్రశ్నలకు దీటుగా సమాధానం ఇచ్చేందుకు చర్చకు సిద్ధమవుతోంది. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన కార్యక్రమాలు, హామీల అమలు, రాష్ట్రానికి సంబంధించిన కీలక అంశాలపై సభలో చర్చ జరిగే అవకాశం ఉంది. దీంతో రేపటి నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాలు రాష్ట్ర రాజకీయాల్లో వేడిని రాజేసే అవకాశం ఉందని అధికారం పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

**కొత్త బిల్లుల ఆమోదం**

ఈ వర్షాకాల సమావేశాల్లో పలు కీలక బిల్లులు ప్రవేశపెట్టడంతో పాటు, ప్రజలు ఎదుర్కొంటున్న పలు ముఖ్యమైన సమస్యలపై సుదీర్ఘంగా చర్చించే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు, ప్రజా సమస్యలపై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు విపక్షాలు కూడా సిద్ధమవుతున్నాయి. దీంతో ఈసారి వర్షాకాల సమావేశాలు వాడీవేడిగా సాగే సూచనలు కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు, కొత్త బిల్లుల ఆమోదం లాంటివి ప్రభుత్వ అజెండాగా ఉండే అవకాశం ఉంది.

**అధికారులకు ఆదేశాలు జారీ**

అసెంబ్లీ, శాసనమండలి వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సభ లోపల, బయట ప్రశాంత వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశించారు. సభ్యులు కోరిన సమాచారాన్ని సాధ్యమైనంత త్వరగా అందించాలని అధికారులకు సూచించారు. సభకు సంబంధించిన అన్ని శాఖల అధికారులు సమావేశాల సమయంలో అందుబాటులో ఉండాలని శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆదేశించారు. సభ్యులకు అందించే మెటీరియల్‌ను తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో ముందుగానే అందించాలని సూచించారు. సభ లోపల, బయట ప్రశాంత వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని స్పీకర్, ఛైర్మన్? ఆదేశాలు జారీ చేశారు. ధర్నాలు, రాస్తారోకోలు జరగకుండా పోలీసు శాఖ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంటెలిజెన్స్ సమాచారం వేగంగా అసెంబ్లీ అధికారులకు చేరేలా సమన్వయం చేయాలని ఆదేశించారు. సమావేశాల నిర్వహణ కోసం నోడల్ అధికారులను నియమించాలన్నారు.

## వికసిత్ భారత్ లక్ష్య సాధనకు ఐక్యత అవసరం

-మొదటిపేజీ తరువాయి

భగవాన్ మహావీరుడి సందేశమైన 'పరస్పరోపగ్రహో జీవానామ్' అనే సూక్తికున్న ప్రాధాన్యతను ఆయన వివరించారు. 'జీవులన్నీ పరస్పర మద్దతు, సహకారంతో ముడిపడి ఉంటాయి' అని దీని అర్థమని, ఈ సూక్తిని స్థూపంపై చెక్కారని తెలిపారు. ప్రపంచంలోని అనేక ప్రాంతాల్లో హింస, ఘర్షణలు కొనసాగుతున్న తరుణంలో పరస్పర గౌరవం, శాంతియుత సహజీవనం అనే సందేశం ఎంతో అవసరమని ఆయన నొక్కిచెప్పారు.

భారత్ ఎల్లప్పుడూ అహింసా మార్గాన్నే అనుసరించిందని, కశ్మీర్‌లో హింసకు ముగింపు పలికి, శాంతిని పునరుద్ధరించడానికి ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం చేస్తున్న కృషిని ఈ సందర్భంగా ప్రస్తావించారు. అహింస అనేది బలహీనత కాదని, అదొక గొప్ప బలమని అన్నారు. అహింసా స్థూపం ఏర్పాటుకు చొరవ తీసుకోవడం ద్వారా 'నారీశక్తి' స్ఫూర్తిని, మహిళా నేతృత్వంలో జరుగుతున్న అభివృద్ధిని ఇది ప్రతిబింబిస్తోందని ప్రశంసించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన జైన సమాజ మహిళలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో మహిళలే అభివృద్ధికి చోదకశక్తిగా నిలుస్తున్నారని, శాసనసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించే 'నారీశక్తి వందన్ అధినియమ్' ఇందుకు నిదర్శనమని తెలిపారు. హైదరాబాద్ విభిన్న సంస్కృతులకు నిలయమని, నగరం సాధిస్తున్న ప్రగతి వెనుక ఈ వైవిధ్యమే కీలక శక్తిగా ఉందని కిషన్ రెడ్డి అభిప్రాయపడ్డారు. మహానగర ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక అభివృద్ధిలో జైన, బ్రాహ్మణ, మహేశ్వరి వంటి వర్గాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని కొనియాడారు. 'వికాస్ భీ, విరాసత్ భీ' (అభివృద్ధితో పాటు వారసత్వం) అనే స్ఫూర్తితో 'వికసిత్ భారత్ 2047' లక్ష్య సాధనలో హైదరాబాద్ ముఖ్యపాత్ర పోషిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సమాజాన్ని విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నిస్తున్న స్వార్థ శక్తులను ఓడించడానికి అందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. నేటి యువత (జెన్-జీ) సాంకేతికతతో ప్రపంచాన్ని జయించాలని, అదే సమయంలో భారతీయ సాంస్కృతిక విలువలను ఎన్నడూ విస్మరించవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కె. విశ్వేశ్వర్ రెడ్డి, జైన సమాజ ప్రతినిధులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## ఫుట్‌పాత్‌ల ఆక్రమణలు

## రోడ్లపైనే పోతున్న ప్రాణాలు

## కోర్టు ఆదేశాలు పాటించని మున్సిపల్ యంత్రాంగం



ఫుట్‌పాత్‌లు, రోడ్లపై నుంచి ఆక్రమణలను తొలగించాలని రాష్ట్ర హైకోర్టు మున్సిపల్ అధికారులను గతంలోనే ఆదేశించింది. కేవలం ఆక్రమణలను కూల్చివేయడమే కాకుండా, తిరిగి ఆక్రమణలు జరగకుండా గ్రిల్స్ ఏర్పాటు చేసి ఫుట్‌పాత్‌లను పునరుద్ధరించాలని న్యాయమూర్తులు తన ఆదేశాల్లో పేర్కొన్నారు. అయినా మున్సిపల్ యంత్రాంగం నిర్లక్ష్యంగానే వ్యవహరిస్తోంది. కోర్టు ఆదేశాలు జారీ చేసినప్పుడు హడావిడిగా చర్యలు చేపట్టడం, తర్వాత ఆ ప్రయత్నాన్ని విరమించడం అధికారులకు అలవాటుగా మారింది. దీనికి ఒక స్పష్టమైన ఉదాహరణ ఏమిటంటే, మూడు నెలల క్రితం జీహెచ్?ఎంసీ, సీఎంసీ, ఎంఎంసీ కార్పొరేషన్లు ప్రారంభించిన ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు కార్యక్రమాలు గత నెల రోజులుగా నిలిచిపోయాయి. ఈ ఏడాది ఫిబ్రవరి 13, మే 4, జూన్ 23 తేదీలలో ఫుట్‌పాత్ ఆక్రమణల విషయంలో కోర్టు తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేసింది. తమ ఆదేశాలు అమలు కాలేదని అధికారుల నుంచి ఎటువంటి స్పందన రాలేదని కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది.

**తిరిగి పుట్టుకొస్తున్న ఆక్రమణలు :**

ఖైరతాబాద్‌లోని షాదాన్ కాలేజీ, చింతల్ బస్తీ మధ్య రోడ్డు ఆక్రమణలను తొలగించి, రోడ్డు అంచుల వరకు సీసీ (సిమెంట్ కాంక్రీట్) రోడ్డును నిర్మించినప్పటికీ, క్రమంగా ఆక్రమణలు మళ్లీ కనిపించడం మొదలయ్యాయి.

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, రెజిమెంటల్ బజార్ ప్రాంతాలలో, జీహెచ్?ఎంసీ అధికారులు ఆక్రమణలను తొలగించిన కొద్ది రోజులకే వాణిజ్య కార్యకలాపాలు మళ్లీ మొదలయ్యాయి. గాంధీ హాస్పిటల్, కాచిగూడ క్రాస్‌రోడ్స్, సుల్తాన్ బజార్ రోడ్డు, పాతబస్తీలోని చార్మినార్, పత్తర్‌గట్టి, చెట్టా బజార్ రోడ్ల వంటి ప్రాంతాలలో గతంలో తొలగించిన దుకాణాలు మళ్లీ వెలిశాయి.

**రూ.వేలల్లో ఫీజుల వసూలు :**

అల్వాల్ సర్కిల్ డైరీ ఫామ్ రోడ్‌లోని డీ-మార్ట్ జంక్షన్ వద్ద, రోడ్డుపై చిన్న స్టాల్ ఏర్పాటు చేయడానికి రూ.25,000 చెల్లించాల్సి ఉంటుంది. మొబైల్ కిచెన్ వాహనాన్ని పార్క్ చేయడానికి రూ.30,000 ఖర్చవుతుంది. అలాగే ఫాస్ట్ ఫుడ్ సెంటర్లకు అద్దెగా రూ.50,000 వసూలు చేస్తున్నారు.

మణికొండ, నార్సింగి, పుప్పాల్‌గూడ వంటి ప్రాంతాలలో దుకాణదారులు రోడ్డు స్థలాన్ని అద్దెకు ఇస్తున్నారు. టీ స్టాల్స్, పాన్ షాపులు లేదా తోపుడు బండ్ల కోసం రూ.15,000 అద్దె వసూలు చేస్తుండగా, మొబైల్ క్యాంటీన్లకు రూ.30,000 అద్దె విధిస్తున్నారు.

అమీర్‌పేటలో ఫుట్‌పాత్ స్థలం ధర ఎక్కువ. అక్కడ టిఫిన్ షాపులు, టీ స్టాల్స్ లేదా పాన్ షాపులను ఏర్పాటు చేయడానికి నెలకు రూ.30,000 అద్దె వసూలు చేస్తున్నారు.

**పాదాచారులకు ప్రమాదం**

రోడ్ల ఆక్రమణల కారణంగా, పాదాచారులు ప్రధాన రహదారిపై నడవాల్సి వస్తోంది. దీనివల్ల వారు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. కొందరు అధికారులు నెలవారీ లంచాలు తీసుకుంటూ ఈ ఆక్రమణలకు సహకరిస్తున్నారు. ఫుట్‌పాత్‌ల ఆక్రమణలో రాజకీయ జోక్యం కూడా ఉంది. పేదలకు జీవనోపాధి కల్పిస్తున్నామనే ముసుగులో స్థానిక నాయకులు ఫుట్‌పాత్ స్థలాలను అద్దెకు ఇస్తుంటారు.

# తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించాలనుకోవడం నేరమా

- నా అక్రమ నిర్బంధాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను దాడులు,అరెస్టులు, కేసులు.. ఇదేనా కాంగ్రెస్ ప్రజాపాలన
- అత్తాపురం మహేందర్ రెడ్డి, బీజేపీ కొత్తూరు మండల అధ్యక్షులు



**షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 06:** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న తెలంగాణ విమోచన జైత్రయాత్రలో పాల్గొనకుండా నాయకులను, కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ దుర్మార్గపు, అణచివేత చర్య అని బీజేపీ కొత్తూరు మండల అధ్యక్షులు అత్తాపురం మహేందర్ రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

ప్రజాస్వామ్య పద్ధతిలో బీజేపీ చేపడుతున్న శాంతియుత కార్యక్రమాలను అడ్డుకునేం కు అక్రమ అరెస్టులు, నిర్బంధాలకు పాల్పడటం సరికాదని ఆయన స్పష్టం చేశారు. అరెస్టులు చేసి, బెదిరించి బీజేపీ పోరాటాన్ని ఆపలేరని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు.

తెలంగాణ విమోచన కోసం ప్రాణాలర్పించిన వీరుల త్యాగాలను నేటి తరానికి తెలియజేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, దానిని అడ్డుకోవడం చరిత్రను చెరిపేసే ప్రయత్నమేనని ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా, ఎంతగా భయపెట్టాలని చూసినా వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని, ప్రజల పక్షాన బీజేపీ పోరాటాన్ని మరింత బలంగా కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు.

## ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా డా.వి.దివ్య శ్రుతికి "సామాజిక సేవ, విద్య" విభాగంలో గౌరవ డాక్టరేట్




**సీకే న్యూస్ సెప్టెంబర్ 6 ఆదివారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:**కాజీపేట్,రహమత్ నగర్,మేధా హై స్కూల్,సెక్రటరీ డా.వి.దివ్య శ్రు తి,ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా, న్యూఢిల్లీకి చెందిన ది ఎడువర్సిటీ ఐసాస్ ఎడ్యు సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలోని స్వయం ప్రతిపత్తి సంస్థగా,భారత ప్రభుత్వంలో రిజిస్టర్డ్ ఇన్కార్పొరేటెడ్ సంస్థ విద్యా రంగంలో విశిష్ట సేవలు అందిస్తూ,సమాజ సంక్షేమానికి తమ జీవితాలను అంకితం చేసిన విద్యావేత్తలు,సామాజిక సేవకులను సత్కరించే ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టింది.ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల యాజమాన్యాలు,మెంటార్లు,ప్రిన్సిపల్స్,ఉపాధ్యాయులు వంటి విద్యారంగానికిచెందినఐదుగురు విశిష్టవ్యక్తులనువారిసేవలకు,గుర్తింపుగా, సత్కరిస్తూ.ప్రత్యేకంగా బీపీఎల్ కుటుంబాలకు చెందిన విద్యార్థులు,ఆర్థికంగావెనుకబడిన వర్గాలు విద్యకు దూరమైన డ్రాప్అవుట్,విద్యార్థులసంక్షేమం కోసంపనిచేస్తూ,కనీసఅందుబాటు ఫీజులతో నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్న విద్యావేత్తలను ఈ కార్యక్రమం ద్వారా గుర్తించి విద్యా వ్యవస్థను బలోపేతం చేయడంలో, విద్యార్థులకు మెరుగైనఅవకాశాలను,కల్పించడంలో సమాజంలో విద్య పట్ల విశ్వాసాన్ని పెంపొందించడంలో దశాబ్దాలుగా సేవలందిస్తు విద్యా రంగం సామాజిక సేవలో ఆమె అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా మేధా హై స్కూల్, కాజీపేట్ సెక్రటరీ డా. వి.దివ్య శ్రుతి కి "సామాజిక సేవ విద్య" విభాగంలో గౌరవ డాక్టరేట్ ప్రదానంచేసిఘనంగా,సత్కరించారు.ఈ గౌరవం ప్రతీకగా నిలుస్తుంది.ఇది కేవలం ఒక గౌరవ బిరుదు మాత్రమే కాకుండా, విద్య, సేవ సమాజ అభివృద్ధికి అంకితమైన జీవితానికి అందిస్తున్న గౌరవంగా భావించబడుతుంది.వృత్తిపరమైన బాధ్యతలకు మించి సమాజం కోసం పనిచేస్తున్న విద్యావేత్తల సేవలనుగుర్తించిప్రోత్సహించాల్సినఅవసరాన్ని ఈ సత్కారం చాటిచెబుతోంది.ఈ సందర్భంగా సీఎంఓఎఫ్ ఎడ్యు సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున డా. వి.దివ్య శ్రుతి ని లైఫ్టైమ్ మెంబర్షి,పాటుప్రతిష్టాత్మకమైన గోల్డెన్ ట్రోఫీఅందజేసిఘనంగా సత్కరించారు.విద్యా రంగంలో నిరంతర సేవ, సామాజిక బాధ్యత, సమాజ సంక్షేమం పట్ల చూపుతున్న అంకితభావానికి గుర్తింపుగా ఈ లైఫ్టైమ్ మెంబర్షిప్, గోల్డెన్ ట్రోఫీని అందజేశారు.ది ఎడువర్సిటీ ఢ సీఎంఓఎఫ్ ప్రతినిధులు డా.సయ్యద్ ఆజం,నేషనల్ హెడ్, సీఎంఓఎఫ్ ఎడ్యు సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఢ మెంబర్, సౌత్ ఇండియన్ గవర్నింగ్ బాడీ ఆఫ్ ది ఎడువర్సిటీ,డా.నజీర్ అహ్మద్ తెలంగాణ స్టేట్ హెడ్,సీఎంఓఎఫ్ ఎడ్యు సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ది ఎడువర్సిటీకి చెందిన ఇతర బృంద సభ్యులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని డా.వి.దివ్య శ్రుతికిఅభినందనలు శుభాకాంక్షలుతెలియజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవం కేవలం ఉపాధ్యాయ వృత్తిని జరుపుకునే రోజు మాత్రమే కాదు. విద్యను ఒక సామాజిక సేవగా భావించి, సమాజ మార్పు కోసం కృషి చేస్తున్న వ్యక్తులను గుర్తించి గౌరవించే ప్రత్యేకసందర్భం.అన్నారు.డా.వి.దివ్య శ్రుతి కి ఉపాధ్యాయ దినోత్సవ,సందర్భంగాఅందించిన ఈ గౌరవండాక్టరేట్ పొందిన సందర్భంగామేధాస్కూల్,చైర్మన్,డాక్టర్,వి.మధుకర్,రెడ్డి,ఉపాధ్యాయ,బృందం,శు భాకాంక్షలు,తెలిపిఅభినందించారు.

## ఊకే శిరీష కు న్యాయం జరిగేంత వరకు ఈ పోరాటం ఆగదు అంటున్న ఆదివాసి హక్కుల పోరాట సమితి.



**సికె న్యూస్ ప్రతినిధి ఇల్లందు.** ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ మరియు ఆదివాసి 9 తెగల ఐక్య కార్యచరణ సమితి ఆధ్వర్యంలో మహబూబాద్ జిల్లా, పాకాల కొత్తగూడా మండల పరిధిలోని మడగుడం గ్రామం నుండి స్వర్గీయ కుమారి ఊకేశిరీష( నర్సు ) స్వగ్రామం సౌటెగుడం, ములకలపల్లి మండలం, భద్రాద్రి జిల్లా వరకు పాదయాత్రకు పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తుక్కుగూడ ప్రైమ్ కేర్ హాస్పిటల్ లో అత్యంత కిరాతకంగా క్రూరంగా హత్య అత్యాచారం గావించబడ్డ మృతురాలు కుటుంబానికి ప్రభుత్వం నుండి పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మరికొద్ది సమయంలో పాదయాత్ర కొనసాగుతుంది. అని ఆదివాసి సంఘాలు తెలియజేశారు.

# షాద్నగర్ మున్సిపల్ కార్యాలయంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన వీర్లపల్లి శంకర్

- అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు - షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- ఏ పార్టీ నాయకుల సిఫారసులు అవసరం లేదు
- మీ సేవలో దరఖాస్తు చేసుకుంటే అధికారుల పరిశీలన అనంతరం రేషన్ కార్డు మంజూరు



**షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 06:** రంగారెడ్డి జిల్లాషాద్నగర్ నియోజకవర్గంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు మంజూరు చేస్తామని షాద్నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ గారు అన్నారు. షాద్నగర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. రేషన్ కార్డు పొందేందుకు ఏ పార్టీ నాయకుడి సిఫారసు అవసరం లేదని స్పష్టం చేశారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ కేవలం మీ సేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకుంటే, అధికారులు నిబంధనల ప్రకారం పరిశీలించి అర్హత ఉన్న వారికి రేషన్ కార్డులు మంజూరు చేస్తారని తెలిపారు. ప్రజలు దళారులను ఆశ్రయించాల్సిన అవసరం లేదన్నారు.

గతంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో అడిగిన ప్రతి అర్హ కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు, అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు మంజూరు చేశారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డులు మంజూరు చేయడంతో పాటు ఇందిరమ్మ ఇళ్లను కూడా అందిస్తోందన్నారు. ఇందిరమ్మ హయాంలో పేద ప్రజలకు కూడు, గూడు, నీడ కల్పించేందుకు కృషి జరిగిందని, అదే తరహాలో ప్రస్తుత ప్రజా ప్రభుత్వం కూడా ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తోందని వీర్లపల్లి శంకర్ తెలిపారు. పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు.గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో నాణ్యత లేని మక్కిన బియ్యం పంపిణీ చేయడంతో పేదలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆ పరిస్థితిని కొందరు దళారులు తమకు అనుకూలంగా మలుచుకుని దొడ్డు బియ్యాన్ని కొనుగోలు చేసి పాలిష్ చేయించి, తిరిగి సన్న బియ్యం పేరుతో పేదలకు అధిక ధరలకు విక్రయించారని అన్నారు. ప్రస్తుతం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీతో బియ్యం పంపిణీ మరింత సులభతరం, పారదర్శకంగా మారుతుందని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందే మోహన్, మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ హయాంలో పల్లె ప్రగతితో అభివృద్ధి..



- కాంగ్రెస్ పాలనలో పల్లెల విధ్వంసం
- షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్
- కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై నందిగామలో బీఆర్ఎస్ నిరసన
- అంబేద్కర్ విగ్రహానికి, గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ బాకీ కార్డుల అందజేత
- పల్లెల విధ్వంసం.. పడకేసిన పారిశుద్ధ్యంపై ప్రజల్లో చైతన్యం

**షాద్నగర్ నియోజకవర్గం సీకే న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 06:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తవుతున్న సందర్భంగా ఆ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు, వాటి అమలు తీరును ప్రజల ముందుంచేందుకు బీఆర్ఎస్ చేపట్టిన 'కాంగ్రెస్ బాకీ కార్డుల' పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈరోజు నందిగామ గ్రామంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఇంటింటికీ తిరిగి బాకీ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం కేవలం నిరసనకే పరిమితం కాకుండా, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ప్రజలకు గుర్తుచేసి, ఆ హామీల్లో ఏవి అమలయ్యాయి.. ఏవి ఇంకా బాకీ ఉన్నాయి అనే విషయాలను ప్రజలకు వివరించడమే ప్రధాన ఉద్దేశం అని అంజయ్య యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించిన ఆయన.. కాంగ్రెస్ పాలనలో పల్లెల్లో పారిశుద్ధ్య వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైందని, చెత్త సేకరణ, డ్రైనేజీ, పరిసరాల పరిశుభ్రత వంటి కనీస సౌకర్యాల విషయంలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన 'పల్లె ప్రగతి' కార్యక్రమంతో గ్రామాల రూపురేఖలను మార్చి, పారిశుద్ధ్యం, హరితహారం, మౌలిక వసతులు, గ్రామ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చామని గుర్తు చేశారు. ప్రతి గ్రామాన్ని పరిశుభ్రంగా, పచ్చదనంతో, ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో అప్పటి ప్రభుత్వం నిరంతరం పనిచేసిందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజల తరఫున ప్రశ్నించడమే 'కాంగ్రెస్ బాకీ కార్డుల' కార్యక్రమం లక్ష్యమని అంజయ్య యాదవ్ స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించి, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని తెలిపారు. పల్లెల అభివృద్ధి కోసం బీఆర్ఎస్ హయాంలో చేసిన పనులకు, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో పల్లెల్లో నెలకొన్న దుస్థితికి మధ్య ఉన్న తేడాను ప్రజలకు వివరిస్తూ.. హామీల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీసే ప్రజా ఉద్యమంగా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తామని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు వెంకట్ రెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ విఠల్, సర్పంచ్ జెట్ట కుమార్, మాజీ సర్పంచ్ రాజు, మాజీ ఎంపీటీసీ సురేష్, నాయకులు కొమ్ము వెంకటయ్య, ఎర్రగారి స్వామి, ఎర్ర శ్రీనివాస్, పెంటయ్య, కుమార్ గౌడ్, రాంబాబు తదితరులు, గ్రామ బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు

# గోదావరి పుష్కరాల భక్తుల కోసం డార్మెంటరీ నిర్మాణం.



- గోదావరి పుష్కరాల భక్తుల కోసం డార్మెంటరీ నిర్మాణం
- భద్రాచలంలో రూ.1.50 కోట్ల వ్యయంతో డార్మెంటరీ నిర్మాణానికి భూమిపూజ.
- భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిర్మాణాలు సకాలంలో పూర్తి చేయాలి: కలెక్టర్ అంకిత్.

**సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 06,** వచ్చే ఏడాది 2027 జూన్--జూలై నెలల్లో నిర్వహించనున్న గోదావరి పుష్కరాలకు భద్రాచలం వచ్చే భక్తుల సౌకర్యార్థం డార్మెంటరీ హాల్ నిర్మిస్తున్నట్లు భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు తెలిపారు.

గోదావరి పుష్కరాల సందర్భంగా భద్రాద్రి జిల్లాలోని దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామివారి ఆలయానికి దేశ నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉందన్నారు. భక్తులకు వసతి సౌకర్యం కల్పించేందుకు దేవాదాయ--ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో భద్రాచలంలోని అమ్మ సత్రం ప్రాంతంలో రూ.1.50 కోట్ల వ్యయంతో డార్మెంటరీ జీ1 భవనం నిర్మించనున్నట్లు పేర్కొన్నారు.

ఈ నిర్మాణానికి ఆదివారం భూమిపూజ కార్యక్రమం నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి పరివాహక ప్రాంతాల్లో నిర్వహించే గోదావరి పుష్కరాలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరవుతారని, ముఖ్యంగా భద్రాచలం పుణ్యక్షేత్రానికి దేశవ్యాప్తంగా అత్యధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు.

భక్తులకు కనీస వసతులు కల్పించాలనే ఉద్దేశంతో వారి వసతి కోసం దేవాదాయ శాఖ తరపున డార్మెంటరీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. పుష్కరాల పనులపై పది రోజులకు ఒకసారి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తామని, అధికారులు దీనిని గమనించి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.

ఘాట్ నిర్మాణ పనులను ఇరిగేషన్ శాఖ అధికారులు, తాగునీటి సరఫరా పనులను ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, రహదారి పనులను ఆర్అండ్బీ శాఖ అధికారులు చేపట్టి ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షించాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

పుష్కర పనులు వేగంగా పూర్తి చేయాలి

అనంతరం భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే గోదావరి పుష్కరాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తోందన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు.

గోదావరి పరివాహక ప్రాంతాల్లో చేపట్టిన ఘాట్ నిర్మాణాలతో పాటు డార్మెంటరీ నిర్మాణ పనులను కూడా సకాలంలో, త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఏడు జిల్లాల్లో గోదావరి పుష్కర పనులు కొనసాగుతున్నాయని, ముఖ్యంగా భద్రాచలంలో జరుగుతున్న పనులను నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ వేగంగా, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో భద్రాచలం ఈఓ దామోదర్, సర్పంచ్ పూనం కృష్ణ, ఉపసర్పంచ్ రత్నం కవిత, వార్డు సభ్యులు రమణ, కారం దుర్గారావు, వాణి తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి దేవాలయానికి నూతన బోరు ఏర్పాటు.



**సికె న్యూస్ ప్రతినిధి ఇల్లందు.** టేకులపల్లి మండలం మోదుగులగూడెం గ్రామంలో ఆంజనేయస్వామి ఆలయ పరిధిలో భక్తులు తాగునీటి సమస్య ఇబ్బందులు ఉండకూడదని నూతన బోరు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ చింత కళ్యాణ్.మరియు పంచాయతీ సెక్రెటరీ సంజీవరావు. పూనే వెంకటేశ్వర్లు. గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మండల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ఘన సన్మానం : లయన్స్ క్లబ్ అధ్యక్షులఆధ్వర్యంలో



**సెప్టెంబర్ 06 సీ కే న్యూస్ చేగుంట**

జర్నలిస్టుల దినోత్సవాన్ని పురస్కరించుకుని చేగుంట మండల పట్టణ కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట వారి ఆధ్వర్యంలో స్థానిక ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులను ఘనంగా శాలువలతో సత్కరించారు. క్లబ్ అధ్యక్షుడు రాజనకు రామచంద్రం నేతృత్వంలో లయన్స్ సభ్యులు విలేకరులకు శాలువాలు కప్పి, వారి నిరంతర ప్రజాసేవకు గుర్తింపుగా కలం (పెన్) అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ... ప్రజా సమస్యలను వెలికితీస్తూ, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తున్న జర్నలిస్టుల పాత్ర సమాజంలో ఎంతో కీలకమైనదని కొనియాడారు. సమాజ హితం కోసం నిరంతరం శ్రమిస్తున్న పాత్రికేయుల సేవలు ఎనలేనివని అని అన్నారు,అలానే కలం యోధులను గౌరవించుకోవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు ఉపాధ్యక్షులు, సెక్రెటరీ ఉద్యోగులు, పాల్గొన్నారు,

# ఎంబీబీఎస్ సీటు సాధించిన పేద విద్యార్థినికి ఎమ్మెల్యే అభినందనలు



**సీకే న్యూస్ ప్రతినిధి వనపర్తి జిల్లా**

పేదరికాన్ని అధిగమించి వైద్య విద్యలో రాణించడం అభినందనీయం: ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి, సెప్టెంబర్ 6: నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థిని బి. హేమావతి పట్టుదలతో చదివి ఎంబీబీఎస్ సీటు సాధించడం అభినందనీయమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు.

కొత్తగూడెం ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించిన హేమావతిని ఆదివారం వనపర్తిలోని తన నివాసంలో ఎమ్మెల్యే సన్మానించి అభినందించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదరికం చదువుకు అడ్డంకి కాదని హేమావతి నిరూపించిందన్నారు. జీవితంలో ఎదురయ్యే కష్టాలను అధిగమిస్తూ లక్ష్యసాధన కోసం కృషి చేస్తే విజయం సాధించవచ్చని తెలిపారు. హేమావతి వైద్య విద్యను విజయవంతంగా పూర్తి చేసి మంచి వైద్యురాలిగా ఎదగాలని, ముఖ్యంగా పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించే స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

హేమావతి తండ్రి బి. మాధవుడు 2019లో మృతి చెందడంతో అప్పటి నుంచి ఆమె తల్లి బి. లత కూలి పనులు చేస్తూ కుమార్తెను చదివించారు. తల్లి కష్టాన్ని స్ఫూర్తిగా తీసుకున్న హేమావతి పట్టుదలతో విద్యనభ్యసించి వైద్య విద్యలో ప్రవేశం పొందడం పట్ల ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు.

తనను సన్మానించి ప్రోత్సహించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి హేమావతి, ఆమె కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థిని కుటుంబ సభ్యులతో పాటు కాంగ్రెస్ నాయకులు మండ్ల దేవన్న నాయుడు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సరళ రెడ్డి మృతి అత్యంత బాధాకరం: బొల్లి వెంకటరాజు.



**సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 06,**

భద్రాచలం ప్రముఖ ఛానల్ సీనియర్ రిపోర్టర్ కర్ర అనిల్ రెడ్డి సతీమణి సరళ రెడ్డి మృతి అత్యంత బాధాకరమని, ఆమె లేని లోటును ఎవరూ తీర్చలేరని టీఎస్ ఎస్పీడీసీఎల్ కంపెనీ రాష్ట్ర కార్యదర్శి బొల్లి వెంకటరాజు అన్నారు.

శనివారం మాజీ జెడ్పీటీసీ అన్నెం సత్యనారాయణ మూర్తి (సత్యాలు) తో కలిసి సరళ రెడ్డి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సీనియర్ రిపోర్టర్ అనిల్ రెడ్డిని పరామర్శించారు. ఈ సందర్భంగా వెంకటరాజు మాట్లాడుతూ సరళ రెడ్డి చిన్ననాటి నుంచే టైలరింగ్, బోటిక్ వంటి వృత్తుల్లో రాణిస్తూ భర్తకు సహకరించడమే కాకుండా ఎంతోమంది మహిళలకు ఉపాధి కల్పించారని తెలిపారు. అనిల్ రెడ్డి మీడియా రంగంలో అత్యున్నత స్థాయికి ఎదగడంలో సరళ రెడ్డి అందించిన సహకారం మరువలేనిదని అన్నారు. చిన్న వయసులోనే ఆమె మృతి చెందడం విషాదకరమని, అనిల్ రెడ్డి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని చెప్పారు. భార్య వియోగం నుంచి అనిల్ రెడ్డి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో మీడియా ప్రతినిధులు, అనిల్ రెడ్డి స్నేహితులు పాల్గొని సరళ రెడ్డి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు.

## మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభిచిన అంబటి



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి** చింతకాని సెప్టెంబర్ 06:-మండల పరిధిలోని తిమ్మినేనిపాలెం గ్రామానికి చెందిన చెరుకూరి వీరభద్రం,అప్పారావు వారి తల్లితండ్రుల జ్ఞాపకార్థం ఉచితంగా మినరల్ వాటర్ అందించడానికి వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. ఈ ప్లాంటును మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరావు,గ్రామ సర్పంచ్ కొమ్మ ప్రభు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి సేవ చెయ్యాలనే ఆలోచన రావడం అభినందనీయం అని,చెరుకూరి వీరభద్రం సోదరుల కుటుంబసభ్యులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు దమ్మాలపాటి జగన్,కూచిపూడి బుచ్చిబాబు, చెరుకూరి నాగేశ్వరరావు షేక్ మధార్ ఆళ్ళ శ్రీనివాస్, బద్రీకాశి,షేక్ అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు స్లాబ్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన .సర్పంచ్ తాళ్లూరి స్వప్న.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**

జగన్నాధపురం గ్రామంలో. ఎస్ సైదా ఉ మదర్ బి.దంపతుల ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పనులకు గ్రామ సర్పంచ్ తాళ్లూరి స్వప్న కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు. లబ్ధిదారులు పాల్గొన్నారు. పేదల సొంతింటి కలను సాకారం చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకం ఎంతో ఉపయోగకరమని సర్పంచ్ తాళ్లూరి స్వప్న తెలిపారు.

ఈ కార్యక్రమానికి:-ఉప సర్పంచ్ అలవాల శ్రీదేవి. వార్డు సభ్యులు తోటకూరి హరీష్. గ్రామ శాఖ అధ్యక్షుడు వజ్రాల వెంకటేశ్వర్లు. కిసాన్ సెల్ అధ్యక్షుడు తన్నీరు పుల్లయ్య. గ్రామ పెద్దలు. తాళ్లూరి రమేష్. సింగ్ కిషోర్. అరువురి వెంకటేశ్వర్లు. సేవాదళ్ అధ్యక్షుడు అలవాల నాగేశ్వరరావు. మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్ సైదా. తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన గౌరవ సర్పంచ్ ఓబీనబియిన లక్ష్మి అచ్చయ్య .

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** పాతర్లపాడు ఎస్ కాలనీ లో ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఖమ్మం లో ప్రైవేట్ హాస్పిటల్ శ్రీ దిశ హాస్పిటల్ తొ మాట్లాడి డాక్టర్స్ తొ పెట్టించటం జరిగింది..డాక్టర్స్ ఆరోగ్య సమస్యలు తెలుసుకొని సరైన మందులు ఇవ్వటం జరిగింది....

ఈ కార్యక్రమానికి లిఉప సర్పంచ్ దారెల్లి సురేష్ మాజీ ఎంపీటీసీ జానికిరామయ్య ఎంఙా నియోజకవర్గ ఇంచార్జ్ దారెల్లి రమేష్ గారు, సఎటఙ మాజీ అధ్యక్షులు మండేపూడి రామారావు గారు, వార్డ్ మెంబెర్స్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు....



## శ్రీ పెరుమాళ్ళపల్లి వారి వివాహ వేడుకకు హాజరైన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు



**మధిర సెప్టెంబర్ 06(సికె న్యూస్)ప్రతినిధి.** మధిర శ్రీ పెరుమాళ్ళ పల్లి ఆనందరావు శ్రీ మతి జెస్సి మృదులాంజలి కుమారుడు వివాహానికి ముఖ్యఅతిథిగా విచ్చేచేసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు వరుడు : డాక్టర్ షాలెమ్ శ్రీకర్ వధువు : డాక్టర్ శ్వేత వీరి వివాహం సికింద్రాబాద్ లో ఇంపీరియల్ గార్డెన్స్ లో శనివారం రోజు న సెప్టెంబర్ 5 న అంగరంగ వైభవంగా జరిగింది తదనంతరం కర్నాటి రామారావు వధూవరును ఆశీర్వదించి వారు మాట్లాడుతూ సమాజానికి ఆరోగ్యానికి పంచే పవిత్ర వృత్తిలో ఉన్న మీ ఇద్దరి మనుషులు నేడు ఏడు అడుగుల బంధంతో ఒక్కటే డాక్టర్ షాలెమ్ శ్రీకర మరియు డాక్టర్ శ్వేతా వైవాహిక జీవితం నిండు నూరేళ్లపాటు ఆనందోత్సాహాల ఆయు ఆరోగ్యాలతో అన్యోన్యంగా సుఖ సంతోషాలతో వెరిజిల్లిసాగాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు పోచెపల్లి సురేష్ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు పోచెపల్లి శంకర్ గ్రామ శాఖ బుర్రి రవి బుర్రి మార్క్ తదితరులు వివాహ నికి హాజరై వధూవరులు ఆశీర్వదించారు

## మధిర అభివృద్ధికి రూ.47 కోట్ల భారీ నిధులు

- **మడుపల్లి రోడ్డు, ఏటి బ్రిడ్జికి రూ.26 కోట్లు.. సిరిపురం--మెట్టగుట్ట డబుల్ రోడ్డుకు రూ.21 కోట్లు**
- **జీవో విడుదల.. భట్టి విక్రమార్కకు కాంగ్రెస్ నాయకుల కృతజ్ఞతలు**

**మధిర సెప్టెంబర్ 06 (సికె న్యూస్) ప్రతినిధి.**

మధిర: మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయకుమార్ ఈరోజు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మధిర నియోజకవర్గానికి మంజూరైన అభివృద్ధి నిధుల వివరాలను వెల్లడించారు.

మధిర మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ సెంటర్ నుంచి శివాలయం మీదుగా ఏటి మీద బ్రిడ్జి నిర్మాణంతో మడుపల్లి వరకు రహదారి విస్తరణ, అభివృద్ధి పనులకు రూ.26 కోట్ల నిధులు మంజూరైనట్లు తెలిపారు.

అదేవిధంగా సిరిపురం నుంచి మెట్టగుట్ట వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి రూ.21 కోట్ల నిధులు మంజూరైనట్లు తెలిపారు. ఈ రెండు ప్రధాన రహదారి అభివృద్ధి పనులకు కలిపి రూ.47 కోట్ల నిధులు మంజూరు కావడం మధిర అభివృద్ధిలో కీలక మైలురాయిగా పేర్కొన్నారు. మడుపల్లి రోడ్డు, ఏటి బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే మధిర పట్టణానికి రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడటంతో పాటు మధిర నుంచి హైదరాబాద్‌కు వెళ్లే ప్రయాణ సమయం కూడా తగ్గే అవకాశం ఉందని తెలిపారు. అలాగే సిరిపురం--మెట్టగుట్ట డబుల్ రోడ్డు పూర్తయితే ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం అవుతాయని పేర్కొన్నారు.

ఈ నిధులు మంజూరు కావడానికి జిల్లా కాంగ్రెస్ నాయకులు, డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి కృషితో పాటు, డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులు, మున్సిపల్ పాలకవర్గ సభ్యులు చేసిన అభ్యర్థనలు ప్రధాన కారణమని తెలిపారు.

మధిర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ భారీగా నిధులు మంజూరు చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క కాంగ్రెస్ పార్టీ నాయకులు, మున్సిపల్ పాలకవర్గ సభ్యులు, ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు.

ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత రామనాథం, వైస్ చైర్మన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సూరం శెట్టి కిషోర్, పులిబండ్ల చిట్టిబాబు, కౌన్సిలర్ శ్రీపాలశెట్టి వెంకట్రావు, కాంగ్రెస్ నాయకులు లక్ష్మారెడ్డి, తన్నీరు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## గిరిజన దర్బార్, ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు సకాలంలో హాజరు కావాలి.



**సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 06,**

సోమవారం భద్రాచలం ఐటీడీఏ, సబ్ కలెక్టర్ కార్యాలయాల్లో నిర్వహించనున్న గిరిజన దర్బార్, ప్రజావాణి కార్యక్రమాలకు అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు, డివిజన్ అధికారులు సకాలంలో హాజరు కావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్, సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

గిరిజనులు, ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదులను అందజేయాలని వారు సూచించారు. సంబంధిత యూనిట్ అధికారులు, డివిజన్ అధికారులు ఉదయం 10.30 గంటలకు భద్రాచలం ఐటీడీఏ, సబ్ కలెక్టర్ కార్యాలయాల్లోని సమావేశ మందిరాల్లో తప్పనిసరిగా హాజరుకావాలని పేర్కొన్నారు

## గణేష్ ఉత్సవాల నిర్వహణపై పోలీసుల ప్రత్యేక నిఘా




**సీకే న్యూస్ ప్రతినిధి, వనపర్తి జిల్లా** నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: సీఐ సుగంధ రత్నం

వనపర్తి, సెప్టెంబర్ 6: గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించేలా వనపర్తి జిల్లా పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. జిల్లావ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్న గణేష్ మండపాల నిర్వాహకులతో సమన్వయం చేస్తూ భద్రతా ఏర్పాట్లపై సూచనలు చేస్తున్నారు.

ఈ సందర్భంగా వనపర్తి సీఐ సుగంధ రత్నం మాట్లాడుతూ.. గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసు శాఖ సూచించే నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. మండపాల వద్ద విద్యుత్ భద్రత, అగ్ని ప్రమాదాల నివారణ, జనసందోహం నియంత్రణతో పాటు శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఉత్సవాల సమయంలో ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు ముందస్తు చర్యలు చేపట్టాలని సీఐ కోరారు. గ్రామాలు, పట్టణాల్లో ఏర్పాటు చేసే గణేష్ మండపాల కమిటీ సభ్యులు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ సుగంధ రత్నం స్పష్టం చేశారు. గణేష్ ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, సోదరభావంతో ప్రశాంతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు.

# చింతకాని ఉన్నత పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

- గురువుల సేవలు చిరస్మరణీయం.. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలి
- ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించిన విద్యార్థులు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని, సెప్టెంబర్ 5: చింతకాని ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం శ్రీమతి ఉషా మహాలక్ష్మి అధ్యక్షతన, ఉపాధ్యాయులు పీడీ శ్రీ పూనాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. పాఠశాల మేనేజింగ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ముందుగా భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ తత్వవేత్త, విద్యావేత్త డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు తమ ఉపాధ్యాయులకు పూలదండలు వేసి, పెన్నులు బహూకరించి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. గురువుల పట్ల తమకున్న గౌరవం, కృతజ్ఞతను విద్యార్థులు చాటుకున్నారు. ఈ సందర్భంగా హెచ్ఎం ఉషా మహాలక్ష్మి, ఉపాధ్యాయులు, పీడీ పూనాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణ, నైతిక విలువలను అలవర్చుకొని చదువుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సెల్‌ఫోన్ల వినియోగానికి దూరంగా ఉంటూ, విద్యతో పాటు మంచి నడవడికను అలవర్చుకొని జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.

విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, గురువుల బోధనలు, సూచనలు జీవితాంతం విద్యార్థులకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజింగ్ కమిటీ సభ్యులు, సహచర ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చిత్రం: చింతకాని ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో హెచ్ఎం ఉషా మహాలక్ష్మి, పీడీ పూనాటి వెంకటేశ్వర్లు, సహచర ఉపాధ్యాయులను సన్మానిస్తున్న విద్యార్థులు.

# శబరిమాత ఆశీస్సులతో బోథ్ ప్రజలకు సుఖశాంతులు కలగాలి



**సికె.న్యూస్.బోథ్** బోథ్ మండలంలోని కనుగుట్ట గ్రామంలో శ్రీ శబరిమాత ఆశ్రమంలో శ్రావణ మాసం సందర్భంగా నిర్వహించిన అఖండ జ్యోతి కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మాజీ ఎంపీ సోయం బాపూరావు, మాజీ డీసీసీబీ చైర్మన్ అడ్డీ భోజారెడ్డి, మాజీ జడ్పీటీసీ గోకా గణేష్‌రెడ్డిలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి శబరిమాత ఆశీర్వాదం తీసుకున్నారు.

అనంతరం శబరిమాత ఆశ్రమం వద్ద ఆడే గజేందర్ అందించిన రూ. 5 లక్షల నిధులతో నిర్మించిన నూతన షెడ్‌ను ప్రారంభించారు. భక్తులకు, ఆశ్రమానికి ఈ షెడ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.

ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ.. శబరిమాత భక్తి, విశ్వాసం, సహనం, త్యాగానికి ప్రతీక అని అన్నారు. శ్రీరాముడి కోసం ఎన్నో సంవత్సరాలు ఎదురుచూసి, అపారమైన భక్తితో స్వామివారిని సేవించిన శబరిమాత జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు.

శబరిమాత ఆశీస్సులతో ప్రజలందరి జీవితాల్లో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. శ్రావణ మాసంలో అఖండ జ్యోతి వెలిగించడం ఎంతో పవిత్రమైన కార్యక్రమమని, ఆ జ్యోతి వెలుగు ప్రతి ఇంటా నిండాలని, ప్రతి కుటుంబంపై శబరిమాత కరుణాకటాక్షాలు ఉండాలని కోరుకున్నారు.

శబరిమాత ఆశ్రమం మరింత అభివృద్ధి చెంది, భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా నిలవాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఆకుల అనిత రాజేందర్ బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి చంటి, బోథ్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగయ్య, డీసీసీ ప్రధాన కార్యదర్శి పోశెట్టి, కార్యదర్శి వినయ్, జిల్లా ఉప సర్పంచుల సంఘం ఉపాధ్యక్షులు అరుణ్ రెడ్డి, బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం పోత రెడ్డి, బోథ్ మాజీ ఎంపీటీసీ చట్ల ఉమేష్, బోథ్ మండల అధ్యక్షులు భోజన్న, సోనాల మండల అధ్యక్షులు గాజుల పోతన్న, నక్కలవాడ సర్పంచ్ నవీన్, మర్లపెల్లి ఉప సర్పంచ్ రమేష్,తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజు రెడ్డి, అచ్యుత్ రెడ్డి, దినేష్, నాయుడి రవి,బుచన్న, రవి, శంషుద్దీన్, ఆశన్న, భోజన్న, రాములు, రమేష్, ఎల్లయ్య, రాజేందర్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి.




**సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 06,** సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు ఉదయం 10 గంటలకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు.

ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, వాటిపై తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

జిల్లా ప్రజల సౌకర్యార్థం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో, కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లోనూ ప్రజావాణి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# మధిరలో పడకేసిన పారిశుధ్యం

- అభివృద్ధి మాటున భట్టి విక్రమార్క కుటుంబం కమిషన్ల రాజ్యం!
- ప్రజల ఆరోగ్యం గాలికొదిలి.. కమిషన్లపై దృష్టి
- పట్టించుకోని పాలకవర్గం.. ఉత్సవ విగ్రహాలుగా మారిన ప్రజాప్రతినిధులు
- మధిరలో ఎక్కడ చూసినా అపరిశుభ్రత.. విజృంభిస్తున్న సీజనల్ వ్యాధులు
- మున్సిపాలిటీలకు నెలనెలా నిధులిచ్చిన ఖు=.. ఇప్పుడు నిధుల కొరత ఎందుకు?
- లింగాల కమల్ రాజు

**మధిర, సెప్టెంబర్ 06(సికె న్యూస్)ప్రతినిధి.** మధిర పట్టణంలో పారిశుధ్య నిర్వహణ పూర్తిగా పడకేసిందని, ఎక్కడ చూసినా చెత్తాచెదారం, అపరిశుభ్రత కనిపిస్తోందని ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్, మధిర నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ లింగాల కమల్ రాజు తీవ్రంగా విమర్శించారు.

ఆదివారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి మధిర పట్టణంలోని వివిధ వార్డులు, మెయిన్ రోడ్డులో పారిశుధ్య పరిస్థితులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టణంలో నెలకొన్న దారుణ పరిస్థితులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

పాలకవర్గం చేతులు కట్టేసిన పరిస్థితి

మధిర మున్సిపాలిటీలో పాలకవర్గం ఉన్నప్పటికీ ప్రజల సమస్యలను పట్టించుకునే పరిస్థితి లేదని కమల్ రాజు ఆరోపించారు.

అభివృద్ధి కమిటీ పేరుతో పాలకవర్గం చేతులు కట్టేశారని, ప్రజల సమస్యలపై నిర్ణయాలు తీసుకునే స్వేచ్ఛ లేకుండా చేసి వారిని కేవలం ఉత్సవ విగ్రహాలుగా మార్చేశారని విమర్శించారు.

పట్టణంలో పారిశుధ్యం ఇంత అధ్వానంగా ఉన్నప్పటికీ పాలకవర్గం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.

కె టి ఆర్ పురపాలక శాఖ మంత్రిగా ఉన్నప్పుడు నెలనెలా నిధులు

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోకె టి ఆర్ పురపాలక శాఖ మంత్రిగా ఉన్న సమయంలో మున్సిపాలిటీలకు పారిశుధ్య నిర్వహణ, పట్టణ అభివృద్ధి కోసం నెలనెలా నిధులు అందించేవారని కమల్ రాజు తెలిపారు.

పట్టణ ప్రగతి కార్యక్రమం ద్వారా మున్సిపాలిటీలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి, పారిశుధ్య నిర్వహణకు అవసరమైన నిధులను అందుబాటులో ఉంచారని పేర్కొన్నారు.

దీంతో అప్పట్లో పట్టణాల్లో పారిశుధ్య నిర్వహణ మెరుగ్గా జరిగేదని, ప్రస్తుతం మాత్రం మున్సిపాలిటీలకు సరైన నిధులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు.

ప్రజల ఆరోగ్యం కంటే కమిషన్లపైనే దృష్టి

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు అవసరమైన పారిశుధ్యం, డ్రైనేజీలు, చెత్త తొలగింపు వంటి మౌలిక సమస్యలను పట్టించుకోవడం లేదని కమల్ రాజు ఆరోపించారు.

ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ప్రజల ఆరోగ్యం, పారిశుధ్యం కంటే కమిషన్లు వచ్చే పెద్ద పెద్ద పనులపైనే దృష్టి ఉందా? అని ప్రశ్నించారు.

"మున్సిపాలిటీలకు అవసరమైన నిధులు ఇవ్వకుండా.. పెద్ద పెద్ద పనులు చేపట్టి వాటినే అభివృద్ధి అని చెప్పుకోవడం ఎందుకు?" అని నిలదీశారు.

పెద్ద పనుల వెనుక కమిషన్ల వ్యవహారాలపై దృష్టి పెట్టడం తప్ప.. ప్రజలకు నిత్యం అవసరమైన పారిశుధ్య సమస్యలను పరిష్కరించడంపై ప్రభుత్వం ఎందుకు దృష్టి పెట్టడం లేదని ప్రశ్నించారు.

"భట్టి విక్రమార్క కుటుంబం కమిషన్ల కోసమే అభివృద్ధి చేస్తుందా?"

భట్టి విక్రమార్క కుటుంబానికి సంబంధించిన ప్రయోజనాలు, కమిషన్లు వచ్చే పనులకే ప్రాధాన్యత ఇస్తున్నారనే విమర్శలు ప్రజల్లో ఉన్నాయని కమల్ రాజు అన్నారు.

ప్రజలకు ఉపయోగపడే పారిశుధ్యం, డ్రైనేజీలు, మౌలిక వసతులపై దృష్టి పెట్టకుండా.. పెద్ద కాంట్రాక్టులు, భారీ పనులపైనే ఆసక్తి చూపడం ఏమిటని ప్రశ్నించారు.

"ప్రజల ఆరోగ్యం ముఖ్యం కాదు.. కమిషన్లు వచ్చే పనులే ముఖ్యమా?" అని ప్రభుత్వాన్ని నిలదీశారు.

సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయి

పట్టణంలో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో సీజనల్ వ్యాధులు విజృంభించే పరిస్థితి ఏర్పడిందని కమల్ రాజు ఆందోళన వ్యక్తం చేశారు.

చెత్త పేరుకుపోవడం, డ్రైనేజీల సమస్యలు, అపరిశుభ్ర వాతావరణం ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారుతున్నాయని అన్నారు.

ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడకుండా వెంటనే పారిశుధ్య చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

బీఆర్ఎస్ ప్రజా పోరాటానికి సిద్ధం

మధిర ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, వెంటనే మున్సిపాలిటీకి అవసరమైన నిధులు విడుదల చేసి పారిశుధ్య సమస్యలను పరిష్కరించాలని కమల్ రాజు డిమాండ్ చేశారు.

ప్రజల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకపోతే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజా పోరాటం చేపడతామని లింగాల కమల్ రాజు హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో చిత్తారు నాగేశ్వరరావు, పల్లపోతుల వెంకటేశ్వరరావు, అరిగే శ్రీనివాసరావు, బొగ్గుల భాస్కర్ రెడ్డి, మధిర మున్సిపాలిటీ 19వ వార్డు కౌన్సిలర్ యన్నంశెట్టి వెంకట అప్పారావు, వంకాయలపాటి నాగేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ ధీరావత్ మాధవి, ముత్తవరపు ప్యారి, పరిశ శ్రీనివాసరావు, చీదిరాల రాంబాబు, అబ్దుల్ ఖురేషి, ఆళ్ల నాగబాబు, వేల్పుల శివ, లంకెమల్ల నాగేశ్వరావు, చారుగుండ్ల నరసింహమూర్తి, షేక్ ఖాదర్, షేక్ జాన్ సైదా, దిల్, శ్రీను, భాస్కర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.





## 8న యువజన భారీ ప్రదర్శన, బహిరంగ సభను జయప్రదం చేయాలి.









**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 6.** యువత తలుచుకుంటే ఏదైనా సాధించగలరు: ఏఐవైఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్

వలిగొండ: సెప్టెంబర్ 8న మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించనున్న యువజన భారీ ప్రదర్శన, బహిరంగ సభను జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ నాయకులు పిలుపునిచ్చారు. వలిగొండ మండలంలోని దుప్పల్లి గ్రామంలో ఆదివారం ఏఐవైఎఫ్ ప్రచార జాతాను ప్రారంభించారు. ఏఐవైఎఫ్ మాజీ నాయకులు కామ్రేడ్ బాలగోని సత్యనారాయణ జెండా ఊపి ప్రచార జాతాను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా మాజీ అధ్యక్షులు ఎల్లంకి మహేష్ మాట్లాడుతూ.. యువత తలుచుకుంటే ఏదైనా సాధించగలరని అన్నారు. బీహార్‌లో విద్యార్థులు, నిరుద్యోగుల నిరసన సందర్భంగా ఓ ఆరేళ్ల బాలుడు విద్య, ఉద్యోగాలు, భవిష్యత్తుపై తనకు అర్థమైన రీతిలో ప్రశ్నించిన ఘటనను ప్రస్తావించారు. చిన్నారి ప్రశ్నలను సైతం ప్రభుత్వం సహించలేని పరిస్థితి ప్రజాస్వామ్యానికి ఆందోళనకర సంకేతమని అన్నారు.

ప్రశ్నించడం నేరం కాదని, నిరసన వ్యక్తం చేయడం ప్రజాస్వామ్య హక్కు అని పేర్కొన్నారు. యువత ప్రశ్నలకు పోలీసు బలంతో కాకుండా పాలనలో జవాబుదారీతనంతో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దేశంలో లక్షలాది మంది యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారని, ప్రభుత్వ శాఖల్లో భారీ సంఖ్యలో ఉద్యోగ ఖాళీలు ఉన్నప్పటికీ వాటిని భర్తీ చేయడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు.

ప్రధాని నరేంద్ర మోదీ ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీని అమలు చేయలేదని ఆరోపించారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని, ప్రకృతి సంపదపై ప్రజలకు హక్కు కల్పించాలని, 'భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యాక్ట్' (దీచీజు+ూా) రూపొందించి అమలు చేయాలని ఏఐవైఎఫ్ డిమాండ్ చేస్తోందన్నారు.

అలాగే సెప్టెంబర్ 8, 9, 10 తేదీలలో యాదగిరిగుట్టలో నిర్వహించనున్న ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభలను విజయవంతం చేయాలని యువత, విద్యార్థులు, ప్రజాస్వామ్యవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ఏఐవైఎఫ్ మాజీ నాయకులు ఎలగందుల అంజయ్య మాట్లాడుతూ.. దేశంలో సహజ వనరులు పుష్కలంగా ఉన్నాయని, మానవ వనరులకు కొదవ లేదన్నారు. సాంకేతిక రంగాల్లో వస్తున్న విప్లవాత్మక మార్పులకు అనుగుణంగా యువతను విజ్ఞానవంతులుగా తీర్చిదిద్ది సమాజాభివృద్ధిలో భాగస్వాములను చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మాజీ నాయకులు కట్ల యాదగిరి, నరిగె యాదయ్య, అంబటి అంజయ్య, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మొగుళ్ల శేఖర్‌రెడ్డి, మండల అధ్యక్ష కార్యదర్శులు మారోజు నరసిమాచారి, సుద్దాల సాయికుమార్, మండల సమితి సభ్యులు కన్నబోయిన పృథ్వీరాజ్, మెట్టు లక్ష్మీనారాయణ, మునుగోటి చంద్రం, ఏఐఎస్ఎఫ్ మండల కన్వీనర్ బాలగోని మత్స్యగిరి, కావేటి సుధాకర్, నోముల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇదే వార్తను కావాలంటే.

## నకిలీ పత్రాలు, తప్పుడు రిజిస్ట్రేషన్లతో భూ కబ్జాకు యత్నం -- ఇద్దరు అరెస్ట్

- వారసత్వ వ్యవసాయ భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన నిందితులు
- ఫోర్జరీ, మోసం, తప్పుడు వ్యక్తిత్వంతో రిజిస్ట్రేషన్ చేసినట్లు కేసు నమోదు
- ప్రధాన నిందితుడితో పాటు మరో వ్యక్తి అరెస్ట్ -- మరో ముగ్గురు పరారీలో
- జైనథ్ సీఐ జి. శ్రవణ్ కుమార్




**సికె. న్యూస్ ప్రతినిధి.ఆదిలాబాద్** జైనథ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని భోరాజ్ మండలం రాంపూర్-టి గ్రామంలో వారసత్వంగా వచ్చిన వ్యవసాయ భూమిని నకిలీ పత్రాలు, తప్పుడు రిజిస్ట్రేషన్ల ద్వారా కబ్జా చేసేందుకు ప్రయత్నించిన కేసులో ఇద్దరు నిందితులను శనివారం జైనథ్ పోలీసులు అరెస్ట్ చేశారు.

భోరాజ్ మండలం రాంపూర్-టి గ్రామంలోని సర్వే నంబర్ 30 (పాత), మొత్తం విస్తీర్ణం 7 ఎకరాల 29 గుంటల వ్యవసాయ భూమి 1987 సంవత్సరం నుంచి ఫిర్యాదుదారుడి తండ్రి సయ్యద్ ఖుద్రత్ అలీ పేరున ఉన్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. తండ్రి మరణానంతరం చట్టబద్ధంగా వారసుల మధ్య భూమి విభజన జరిగి, ఫిర్యాదుదారు సయ్యద్ సఫ్దర్ అలీకి 3 ఎకరాల 35 గుంటలు, సయ్యద్ ఆరిఫ్ అలీకి 3 ఎకరాల 34 గుంటల భూమి వచ్చింది.

ఫిర్యాదుదారు 31-12-2025న భూమికి సంబంధించిన వాల్యుయేషన్ సర్టిఫికెట్ కోసం తహసీల్దార్ కార్యాలయాన్ని సంప్రదించగా, తమకు తెలియకుండా భూమికి సంబంధించిన కొన్ని సేల్ డీడ్లు రిజిస్ట్రేషన్ అయి ఆన్‌లైన్ రికార్డుల్లో నమోదైనట్లు గుర్తించారు.

దీనిపై ఫిర్యాదుదారు పోలీసులను ఆశ్రయించగా, నకిలీ పత్రాలు సృష్టించి, తప్పుడు వ్యక్తిత్వం మరియు మోసపూరిత విధానాలతో భూమిని ఇతరుల పేర్లపై అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించినట్లు ఫిర్యాదు చేశారు.

ఫిర్యాదు ఆధారంగా క్రైమ్ నంబర్ 108/2026 ఖ/ా 318(4), 336(3), 340(2) దీచీూ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

అరెస్టయిన నిందితులు:
1 మహేష్ కుమార్ ఖేతాన్ (76), భూక్తాపూర్, ఆదిలాబాద్.
4 మహమ్మద్ ఇబ్రహీం అక్బానీ ఏ మామ్లా సేఠ్ (63), భూక్తాపూర్ కాలనీ, ఆదిలాబాద్.

పరారీలో ఉన్న నిందితులు:
-2 ఉట్ల గణపతి
-3 ఉట్ల ఓంప్రకాశ్
-5 సూరజ్ సేఠ్

కేసులో నిందితులు పరస్పరం కుమ్మక్కై నకిలీ పత్రాలు, తప్పుడు రిజిస్ట్రేషన్ల ద్వారా భూమిపై అక్రమ హక్కులు సృష్టించి, భూ యజమానుల ప్రశాంతమైన స్వాధీనాన్ని భంగం కలిగించేందుకు ప్రయత్నించినట్లు దర్యాప్తులో వెల్లడైంది.

పరారీలో ఉన్న నిందితులను కూడా త్వరలోనే అరెస్ట్ చేసి, నకిలీ పత్రాల తయారీ మరియు అక్రమ రిజిస్ట్రేషన్లకు సంబంధించిన పూర్తి వివరాలను దర్యాప్తులో వెలుగులోకి తీసుకురానున్నట్లు జైనథ్ సీఐ జి. శ్రవణ్ కుమార్ తెలిపారు. అదేవిధంగా నకిలీ పత్రాల సృష్టించడంలో సహకరించిన డాక్యుమెంట్ రైటర్ల పాత్రను పరిశోధిస్తున్నట్లు తెలిపారు. ఈ కేసులో జైనథ్ పోలీసులు చట్టపరమైన చర్యలు కొనసాగిస్తున్నారు.

## ఆదిలాబాద్ డైట్ కళాశాలలో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**సికె. న్యూస్ ప్రతినిధి.ఆదిలాబాద్:**స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీలోని డైట్ కళాశాలలో 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా శిక్షణ కేంద్రంలో జరుగుతున్న వివిధ విభాగాల పనితీరును, రికార్డులను ఆయన నిశితంగా పరిశీలించారు. తనిఖీలో భాగంగా కలెక్టర్ మాట్లాడూ, ూ×= ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, పక్కాగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. నిర్దేశిత గడువులోగా లక్ష్యాలను పూర్తి చేయాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. క్షేత్రస్థాయి నుంచి వచ్చే వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో పాటు, ఎదురయ్యే సాంకేతిక సమస్యలను తక్షణమే పరిష్కరించుకోవాలని పేర్కొన్నారు.

అనంతరం మావల జిల్లా పరిషత్ హైస్కూల్ లో నీ ప్రైమరీ స్కూల్ నిర్మాణ పనుల ఏర్పాట్లను పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఆర్డిఓ జగదీశ్వర్, తాసిల్దార్ శ్రీనివాస్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# పచ్చదనం పెంచితేనే భావితరాలకు ఆరోగ్యకరమైన భవిష్యత్

**బంగారు గూడ మైనారిటీ గురుకులంలో ఘనంగా వనమహోత్సవం**

**మొక్కలను నాటి.. సంరక్షించే బాధ్యత విద్యార్థులదే: జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**సికె. న్యూస్ ప్రతినిధి ఆదిలాబాద్**
పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతని, పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారానే భావితరాలకు ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందించగలమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ఆదిలాబాద్ పట్టణ సమీపంలోని బంగారు గూడ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల/కళాశాల ఆవరణలో ఆదివారం నిర్వహించిన ప్రత్యేక వనమహోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చెట్లు ప్రాణవాయువును అందించడంతో పాటు వర్షపాతం పెరగడానికి, భూగర్భ జలమట్టాలు పెరగడానికి దోహదపడతాయని తెలిపారు. విద్యార్థి దశ నుంచే పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి తమ ఇల్లు, పాఠశాల ఆవరణలో కనీసం ఒక్క మొక్కనైనా నాటి, అది మహావృక్షంగా ఎదిగే వరకు క్రమం తప్పకుండా నీరు పోసి సంరక్షించాలని పిలుపునిచ్చారు.

గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆహ్లాదకరమైన, పచ్చని వాతావరణాన్ని కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు.

అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన డిజిటల్ బోర్డును కలెక్టర్ ప్రారంభించారు. విద్యార్థులకు నూతన దుస్తులను అందజేశారు.

కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, మున్సిపల్ చైర్మన్ బండారి అనూష, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కలీమ్, వైస్ చైర్మన్ రోహిత్, మున్సిపల్ కమిషనర్ జగదీష్, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన జ్యూస్ వరల్డ్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే గారు.....




**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల** ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని యాక్సిస్ బ్యాంక్ సమీపంలో నూతన జ్యూస్ వరల్డ్ సెంటర్ ను ఎమ్మెల్యే బండ్లకృష్ణమోహన్ రెడ్డి రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది.

ఎమ్మెల్యే కి, చైర్పర్సన్ గా కి షాప్ యజమాని శాలువా కప్పి ఘనంగా సత్కరించారు...

జ్యూస్ సెంటర్ లో ఎమ్మెల్యే గారు చైర్ పర్సన్ నాయకులతో కలిసి ఫ్రూట్స్ అలర్ట్ ను తినడం జరిగింది .

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి నరసింహులు యాదవ్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతు, కౌన్సిలర్స్, మాజీ కౌన్సిలర్స్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాన్ని నిలదీయా ప్రజావాణి కార్యక్రమంలో ప్రతి ఒక్క బిఆర్ఎస్ నాయకులు పాల్గొనాలి

**గుగులోతు కృష్ణా నాయక్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు**

**గరిడేపల్లి సీకే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు**
ఏమనగాకాంగ్రెస్ ప్రభుత్వ 420 హామీల అమలుపై గరిడేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కేంద్రల్లో వినతిపత్ర సమర్పణకాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, దీ=ూ పార్టీ రాష్ట్రవ్యాప్త నిరసన కార్యక్రమాల్లో రేపు ఉదయం 10 గంటలకు లి గరిడేపల్లి ఆయా మండల ప్రజావాణి కేంద్రల్లో వినతిపత్రా సమర్పించవలసిందిగా మనవిఈ కార్యక్రమంలో భాగంగా గరిడేపల్లి మండలంమరియు పరిసర అన్ని గ్రామపంచాయతీల చెందిన గ్రామ సర్పంచులు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలో ూూజూ చైర్మన్ లు డైరెక్టర్లు అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు కార్యదర్శులు వార్డు మెంబర్లు అనుబంధ సంఘాల నాయకులు దీ=ూ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ఇన్‌చార్జ్‌లు, ప్రజాప్రతినిధులు ఉదయం10గంటలకి మండల కేంద్రానికి చేరుకుని పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరుతున్నాము.

తేదీ: 07-09-2026, సోమవారం

సమయం: ఉదయం 10:00 గంటలకు వేదిక: గరిడేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు మండల కేంద్రానికి చేరుకొనీ అందరూ సమావేశమై, అక్కడి నుండి ర్యాలీగా బయలుదేరి ప్రజావాణి కేంద్రానికి చేరుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలను అమలు చేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించడం జరుగుతుంది.



గుగులోతుకృష్ణ నాయక్
మాజీ మండల పార్టీ అధ్యక్షులు, గరిడేపల్లి

## సైద్ యూసుఫ్ గారి కుటుంబ సభ్యులను పరామర్శించిన

- మాజీ మున్సిపల్ చైర్మన్
- బి.యస్ కేశవ్,మున్సిపల్ కౌన్సిలర్లు



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :**గద్వాల జిల్లా కేంద్రంలోని 24వ వార్డుకు చెందిన బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు అబ్బు అన్వార్ గారి తండ్రిగారు తెలంగాణ ఫుట్ వేర్ యజమాని సైద్ యూసుఫ్ కొంతకాలంగా అనారోగ్యం కారణంగా. శనివారం ఉదయం తెల్లవారుజామున మృతిచెందారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఉదయం బి.యస్.కేశవ్,మున్సిపల్ కౌన్సిలర్లు,పార్టీ సీనియర్ నాయకులతో కలిసి సైద్ యూసుఫ్ స్వగృహానికి వెళ్లారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. యూసుఫ్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ. వారి కుటుంబ సభ్యులు, మనోధైర్యంతో ఉండాలని భరోసా కల్పించారు.

వారి వెంట మున్సిపల్ కౌన్సిలర్లు ుచీ= జగదీష్ మోహన్ నరసింహ బీఆర్ఎస్ పార్టీ నాయకులు చిత్తరికిరణ్ రామకృష్ణ గోనెగండ్ల జగదీష్ వడ్డేకృష్ణ పెయింటర్ రాము మరియు తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండలో ఘనంగా పద్మశాలి కులదైవం బోనాల వేడుక.










**సి కె న్యూస్ వలిగొండ మండలం బాలరాజు సెప్టెంబర్ ఆరు.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో పద్మశాలి కుటుంబ సభ్యుల కులదైవం మద్దెలమ్మ అమ్మవారి బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు.

పద్మశాలి సంఘం అధ్యక్షులు గంజి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సంఘం కార్యవర్గ సభ్యులు, కులబాంధవులు, బంధుమిత్రుల సమక్షంలో వేడుకలు జరిగాయి.

ఈ సందర్భంగా మహిళలు, కులబాంధవులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు.

అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, పద్మశాలి కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు.

బోనాల వేడుకలో పాల్గొన్న భక్తులు అమ్మవారి ఆశీస్సులు పొందారు.

గంజి బాలనరసింహ, విజయలక్ష్మి, కావ్య, ఉపేందర్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదం ఏర్పాటు చేశారు.

మగ్గం దాత సుంకీ భావన మహేందర్, 5వ వార్డు కుటుంబ సభ్యులు అమ్మవారికి చీరను కానుకగా సమర్పించారు.

భక్తుల సౌకర్యార్థం దాతలు కూరపాటి భూమయ్య, పవిత్ర వాటర్ సదుపాయాన్ని ఏర్పాటు చేశారు.

కులబాంధవులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో బోనాల వేడుక భక్తిశ్రద్ధల మధ్య విజయవంతంగా సాగింది.

ఈ సందర్భంగా పద్మశాలి సంఘం నాయకులు దాతలకు, భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు.

# చిన్నారులకు ఆశీర్వచనాలు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండలం నాగులంచ గ్రామానికి చెందిన అడపా రఘురామ్ -- శృతి దంపతుల కుమారులు జైదీప్, ఆబిదీప్‌ల పంచెకట్టు వేడుకలు హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు పలువురు ప్రముఖులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య,అంబటి రాజేష్,ఐనాలనాగేశ్వరరావు, తన్నీరు వెంకటేశ్వర్లు, తోటకూరి నాగేశ్వరరావు, పువ్వల రాంబాబు, జొన్నలగడ్డ మన్మధరావు, ఐనాల సంజీవ్, వంకాయలపాటి శ్రీకాంత్, అంబటి కోటేశ్వరరావు, తోటకూరి సాయి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు ఆశీస్సులు అందజేసి, వారు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఎదగాలని ఆకాంక్షించారు. వేడుకల్లో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితుల సందడి నెలకొంది.

# గద్వాల జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ అభివృద్ధికి కృషి...



జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో సి.సి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ..

సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల

ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా 10 లక్షల వ్యాయంతో నూతన సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి హాజరయ్యారు..

జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో 10 లక్షల వ్యయంతో సి.సి రోడ్ నిర్మాణానికి భూమి పూజ చేసి శిలాఫలకం ప్రారంభించడం జరిగింది .

ఎమ్మెల్యే మాట్లాడుతూ...

గద్వాల పట్టణంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతిరోజు వందలాదిమంది రకరకాల రోగాలతో ఆసుపత్రికి చికిత్స కోసం రావడం జరుగుతుంది కాబట్టి వారికి మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా ఆసుపత్రిలోకి వచ్చే వాహనాలకు ఆంబులెన్స్ కు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉండడానికి సిసి రోడ్డును నిర్మాణం చేయడం జరుగుతుంది.

రోడ్డును వేసి వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని సంబంధిత, అధికారులకు సూచించారు.

సిసి రోడ్డు తో పాటు ఆసుపత్రిలో పలు అభివృద్ధి కూడా నిర్మాణం చేయడం జరుగుతుందని తెలిపారు.

అదేవిధంగా హాస్పిటల్ నిర్మాణ అభివృద్ధికి నా వంతు సహకారంగా కృషి చేస్తానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి నరసింహులు యాదవ్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంజు రామన్ గౌడ్, కౌన్సిలర్స్ చంద్రశేఖర్, రామలింగేశ్వర కాంప్లే, మాజీ కౌన్సిలర్ పూడూర్ కృష్ణ, వ్యవసాయం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ అంజనేయులు, నాయకులు సాయి శ్యామ్ రెడ్డి, అజయ్ సుధాకర్, వెంకటేశ్వర్లు రెడ్డి, కిరణ్, జిల్లా హాస్పిటల్ సూపరిటెంట్, వైద్యులు, వైద్య సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాగులపల్లిలో వాగు ఆక్రమణలపై చర్యలు

- ఇప్పటికే అధికారులకు లేఖలు.. ఇరిగేషన్ శాఖ వెల్లడి
- మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు సమాచార హక్కు దరఖాస్తుకు ఇరిగేషన్ శాఖ సమాధానం
- పోలీసు శాఖకు సైతం ఆదేశాలు

షాద్ నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 06: రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం ఫరూఖ్‌నగర్ మండలం నాగులపల్లి గ్రామంలో వాగుఆక్రమణలు, భూగర్భ పైపుల నిర్మాణం, ఇతర అక్రమ కార్యకలాపాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఇప్పటికే లేఖలు పంపినట్లు ఇరిగేషన్ శాఖ వెల్లడించింది. షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు సమాచార హక్కు చట్టం--2005 కింద కోరిన సమాచారానికి ఇరిగేషన్ అధికారులు లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు.నాగులపల్లి గ్రామంలో వాగు ఆక్రమణతో పాటు భూగర్భ పైపుల నిర్మాణం, పైపులు వేయడం వంటి అంశాలపై చర్యలు తీసుకోవాలని ఫరూఖ్‌నగర్ తహసీల్దార్, షాద్‌నగర్ రెవెన్యూ డివిజనల్ అధికారి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు ఇప్పటికే లేఖలు పంపినట్లు ఇరిగేషన్ శాఖ తన సమాధానంలో పేర్కొంది.నాగులపల్లి గ్రామంలోని ఒక వెంచర్‌కు జారీ చేసిన ఎన్‌ఓసీ ప్రతితో పాటు, గతంలో ఇచ్చిన ఫిర్యాదులపై తీసుకున్న చర్యలకు సంబంధించిన వివరాలను మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు కోరినట్లు అధికారులు తెలిపారు. అయితే ఎన్‌ఓసీ/వివరణకు సంబంధించిన కొన్ని ధ్రువీకృత పత్రాల్లో వ్యక్తిగత సమాచార అంశాలు ఉన్నందున, సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 8(1)(జె) నిబంధనల ప్రకారం ఆ సమాచారాన్ని వెల్లడించలేమని స్పష్టం చేసినట్లు తెలుస్తోంది.అలాగే బాబుల్ చెరువు మిగులు కాలువ ప్రాంతంలో రోడ్డు వంతెన సమీపంలో భూగర్భ పైపులు వేయడం, ఓపెన్ రెక్టాంగ్యులర్ ఛానల్‌లో మట్టిని పోయడం వంటి చర్యలపై కూడా అవసరమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీసు శాఖ అధికారులకు లేఖ పంపినట్లు ఇరిగేషన్ శాఖ వెల్లడించింది. నాగులపల్లి వాగు ఆక్రమణల వ్యవహారంపై ఇప్పటికే ఉన్నతాధికారులకు లేఖలు వెళ్లిన నేపథ్యంలో.. రెవెన్యూ, ఇరిగేషన్, పోలీసు శాఖలు క్షేత్రస్థాయిలో ఎలాంటి చర్యలు తీసుకున్నాయన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది



# కాసుల కక్కుర్తికి నాణ్యతలేని రోడ్డు నిర్మాణం..! ఇదేనా అభివృద్ధి?



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.

చింతకాని మండలం రేపల్లెవాడ నుంచి నేరడ వరకు నాణ్యత ప్రమాణాలు పాటించకుండా రోడ్డు నిర్మాణం చేపట్టారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజాధనంతో నిర్మించే రోడ్లలో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉండగా, కాసుల కక్కుర్తితో నాసిరకం పనులు చేస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. నిర్మాణం పూర్తయిన కొద్ది కాలానికే రోడ్డు గుంతలమయంగా మారడం అధికారుల పర్యవేక్షణపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.

బ్రిటిష్ కాలంలో నిర్మించిన అనేక బ్రిడ్జిలు, రోడ్లు ఇప్పటికీ చెక్కుచెదరకుండా ఉండగా, నేటి ప్రభుత్వ హయాంలో నిర్మిస్తున్న రోడ్లు స్వల్పకాలంలోనే దెబ్బతినడం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. "ఇదేనా అభివృద్ధి? ప్రజాధనాన్ని ఇలా వృథా చేయడమేనా అభివృద్ధి?" అంటూ నిలదీస్తున్నారు.

నాణ్యతలేని రోడ్డు నిర్మాణంపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# మూడు అడుగులు మాయం.. అర్ధరాత్రి రోడ్డు నిర్మాణం!

**నాగులవంచ--తిమ్మినిపాలెం బీటీ లింక్ రోడ్డుపై నాణ్యతా లోపాల ఆరోపణలు**

**రెండువైపులా వెడల్పు తగ్గించారని స్థానికుల ఆవేదన.. అధికారుల పర్యవేక్షణపై ప్రశ్నలు**



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి., సెప్టెంబర్ 5: నాగులవంచ--తిమ్మినిపాలెం బీటీ లింక్ రోడ్డు నిర్మాణ పనులు ప్రస్తుతం స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. ప్రభుత్వ నిధులతో చేపడుతున్న రోడ్డు పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదంటూ స్థానికులు ఆరోపిస్తున్నారు.

రెండువైపులా మూడు అడుగుల కోత?

రోడ్డు నిర్మాణంలో నిర్ణయించిన వెడల్పు మేరకు పనులు చేపట్టాల్సి ఉండగా, రెండువైపులా సుమారు మూడు మూడు అడుగుల మేర రోడ్డు వెడల్పు తగ్గించి వేసినట్లు స్థానికులు చెబుతున్నారు. దీంతో రోడ్డు నిర్మాణానికి సంబంధించి నిబంధనలు పాటిస్తున్నారా? లేదా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

రోడ్డు వెడల్పు తగ్గడం వల్ల భవిష్యత్తులో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు, ప్రమాదాల ముప్పు ఏర్పడే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అర్ధరాత్రి 12 గంటలకు పనులేంటి?

ఇక రోడ్డు పనులు అర్ధరాత్రి 12 గంటల సమయంలో నిర్వహించడం మరింత చర్చకు దారితీస్తోంది. సాధారణంగా ప్రజలు, వాహనదారులు రాకపోకలు సాగించే సమయంలో పనుల నాణ్యతను అధికారులు పరిశీలించే అవకాశం ఉంటుందని, అయితే అర్ధరాత్రి పనులు చేపట్టడం వల్ల పర్యవేక్షణకు అవకాశం తగ్గుతుందని స్థానికులు పేర్కొంటున్నారు.

అర్ధరాత్రి సమయంలోనే పనులు చేపట్టాల్సిన అవసరం ఏమొచ్చింది? అనే ప్రశ్నలు కూడా స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి.

అధికారుల పర్యవేక్షణ ఎక్కడ?

ప్రభుత్వ నిధులతో చేపడుతున్న రోడ్డు నిర్మాణ పనులను సంబంధిత శాఖ అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి, నాణ్యతా ప్రమాణాలను తనిఖీ చేయాల్సిన బాధ్యత ఉంది. అయితే నాగులవంచ--తిమ్మినిపాలెం రోడ్డు పనుల విషయంలో అధికారుల పర్యవేక్షణ ఏ మేరకు ఉందనే అంశంపై స్థానికులు ప్రశ్నలు సంధిస్తున్నారు.

రోడ్డు వెడల్పు, మందం, ఉపయోగిస్తున్న మెటీరియల్ నాణ్యత, పనుల అంచనాలు, నిబంధనల అమలు తదితర అంశాలను అధికారులు సమగ్రంగా పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు.

నాణ్యతా పరీక్షలు నిర్వహించాలిలి

రోడ్డు నిర్మాణంలో నాణ్యతపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే స్పందించి రోడ్డు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అవసరమైన నాణ్యతా పరీక్షలు నిర్వహించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

ప్రభుత్వం ప్రజల సౌకర్యం కోసం కేటాయిస్తున్న నిధులు సక్రమంగా వినియోగించబడేలా చూడాలని, కాంట్రాక్టర్లు నిర్ణీత ప్రమాణాలకు అనుగుణంగా పనులు చేపట్టేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ప్రజల డిమాండ్ ఒక్కటే..లి

నిబంధనల ప్రకారం రోడ్డు పనులు చేయాలి.. నాణ్యతలో రాజీ పడకూడదు" అని స్థానికులు స్పష్టం చేస్తున్నారు. రోడ్డు పనులపై వస్తున్న ఆరోపణలపై అధికారులు పారదర్శకంగా విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాలని, లోపాలు ఉన్నట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నాగులవంచ--తిమ్మినిపాలెం బీటీ లింక్ రోడ్డు పనులను పూర్తిస్థాయిలో పరిశీలిస్తారా? అనేది వేచి చూడాలి.

## ఎంగేజ్మెంట్ వేడుకలు పాల్గొన్న ఎమ్మెల్యే ....



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల : ఈరోజు కర్ణాటక రాష్ట్రం రాయచూర్ జిల్లా కేంద్రంలోని గద్వాల నియోజకవర్గం లోని ధరూర్ మండలం మార్లబీడు గ్రామానికి చెందిన నాయకులు రాఘవేందర్ రెడ్డి సోదరుడు ని ఎంగేజ్మెంట్ వేడుకలు పాల్గొని కాబోయే నూతన వధూవరులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి రాయచూర్ మాజీమంత్రి బోస్ రాజ్ , మాజీ ఎమ్మెల్యే పాపి రెడ్డి అక్షంతలు వేసి ఆశీర్వదించడం జరిగింది.

అదే విధంగా రాయచూర్ జిల్లా కేంద్రంలోని నూతన గృహప్రవేశానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి పాల్గొని ఇంటి యజమానికి కానుకను అందజేసి హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ ఛైర్మెన్ తిమ్మారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్ గౌడ్, రాయచూర్ కౌన్సిలర్ తిమ్మారెడ్డి, నాయకులు ఆలూరు రామయ్య శెట్టి, రమేష్ రెడ్డి, వీరన్న గౌడ్, సుధాకర్ రెడ్డి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా 1000 రోజుల ప్రజా పాలన వేడుకలు




సికె న్యూస్ ప్రతినిధి ఇల్లందు. సెప్టెంబర్ 06.తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం ఏర్పాటై 1000 రోజులు పూర్తయిన సందర్భంగా ఇల్లందు నియోజకవర్గంలో 1000 రోజుల ప్రజా పాలన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఇల్లందు మున్సిపాలిటీ మార్కెట్ యార్డ్ లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కనకయ్య మాట్లాడుతూ.. కార్యకర్తల నడుమ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో పేదలకు జరుగుతున్న మేలు బీఆర్ఎస్ పార్టీకి కనబడటం లేదా అని ప్రశ్నించారు. వంటా వార్పు, ధర్నాల పేరుతో బీఆర్ఎస్ పార్టీ సర్కస్ చేస్తోందని విమర్శించారు. ప్రజా ప్రభుత్వంలో పేదలందరికీ ఉచిత విద్యుత్, ఉచిత బస్సు, రైతు రుణమాఫీ, రైతు భరోసా, రైతు బీమా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, సన్నబియ్యం, మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇస్తున్నామని తెలిపారు. తమ నియోజకవర్గంలో 800 కోట్లతో రోడ్లు, బ్రిడ్జిలు, అంతర్గత రహదారుల అభివృద్ధి పనులు చేపట్టామని, అర్హులైన పేదలందరికీ నిర్విరామంగా సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి చెక్కులు ఇస్తున్నామని పేర్కొన్నారు. ఇల్లందు నియోజకవర్గా

## హుజూర్నగర్ ముత్యాలమ్మ జాతరవేడుకల్లో పాల్గొన్న యువ నాయకులు పిల్లుట్ల రఘు

బిఆర్ఎస్ యువ నాయకులు పిల్లుట్ల రఘు



హుజూర్నగర్ సికే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు

హుజూర్నగర్ నియోజకవర్గ కేంద్రంలో ఉన్న ముత్యాలమ్మ తల్లి జాతర వేడుకల్లో భాగంగా అంగరంగ వైభవంగా అంబేద్కర్ డప్పు కళాబృందంతో కలిసి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ యువ నాయకులు పిల్లుట్ల రఘు స్థానిక నాయకులతో కలిసి ముత్యాలమ్మ తల్లి జాతర వేడుకల్లో పాల్గొన్నారు అమ్మవారి కృపాకటాక్షాలు నియోజకవర్గ ప్రజలపై ఉండాలని వర్షాలు బాగా కురవాలని పాడిపంటలు పండాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వారు అమ్మవారి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు రానున్న రోజుల్లో మంచి రోజులు వస్తాయని బిఆర్ఎస్ పార్టీ కెసిఆర్ కేటీఆర్ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో హుజూర్నగర్ నియోజకవర్గ కేంద్రాన్ని అనేక రంగాలుగా అభివృద్ధి చెందిందని రానున్న రోజుల్లో కూడా రాష్ట్రంలో మంచి అభివృద్ధి చెందిన నివేదిక వర్గ కేంద్రంగా తీర్చిదిద్దుతామని వారు కోరారు ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మొల్కలపల్లి రాంబాబు మలిదశ ఉద్యమకారులు నగేష్ రాథోడ్ మాజీ జెడ్పిటిసి జగన్ నాయక్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు సందీప్ నాయక్ గ్రామ శాఖ అధ్యక్షులు నరేందర్ నాయక్ యూత్ అధ్యక్షులు మండల నాగేశ్వరరావు వాంకుడోత్ బిక్షం భూక్య రాముడు నాయక్ గిరిజన నాయకులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రేషన్ కార్డ్ పంపిణీలో వివక్షత గ్రామ ప్రథమ పౌరుడు తెలియకుండానే రేషన్ పంపిణీ




సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. చింతకాని మండలం చిన్నమండవ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన రేషన్ కార్డుల పంపిణీ లో గ్రామ ప్రథమ పౌరుడు సర్పంచ్ తెలియకుండానే రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుంది, ప్రభుత్వ పథకాలు ప్రవేశ పెట్టినప్పుడు గ్రామ సర్పంచ్ ద్వారానే చేయాల్సి ఉంటుంది , కానీ దీనికి భిన్నంగా చిన్నమండవ గ్రామంలో జిపిఓ ఇష్టానుసారంగా కార్డులు పంపిణీ చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. గ్రామంలో ఎన్ని నూతన కార్డు వచ్చేయే కూడా జీపీవో చెప్పే పరిస్థితులు లేరని అంటున్నారు.. స్థానిక సర్పంచ్కు తెలియకుండా రేషన్ కార్డులు పంపిణీ చేయటం పట్ల జిల్లా ఉన్నతాధికారులు స్పందించి గ్రామ పాలన అధికారిపై చర్యలు తీసుకోగలరు కోరుతున్నారు.. దీనిపై తాసిల్దార్ వివరణ కోరగా

# ఉత్తమ ఉపాధ్యాయుడిగా అరుణ్



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని : ఖమ్మం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా నాగులవంచ శ్రీ ఆదర్శ హై స్కూల్ ప్రిన్సిపల్ చావా అరుణ్ కుమార్ ఎంపికయ్యారు. గురుపూజోత్సవం సందర్భంగా ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో శనివారం జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, డీఈవో సదానందం చేతుల మీదుగా మెమెంటో, ప్రతిభా పురస్కారం అందుకున్నారు. 28 సంవత్సరాలుగా విద్యారంగంలో చేస్తున్న సేవను పురస్కరించుకొని ఈ పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా అరుణ్ ను పలువురు అభినందించారు. కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు గుర్రం కాంతారావు, ఎంఈఓ సలాది రామారావు, వైరా డివిజన్ అధ్యక్షుడు బోడేపూడి కిరణ్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చింతకాని మండల కేంద్రంలోని ఉన్న వైన్ షాప్ లో దుర్గారావు అనే వ్యక్తి చనిపోయిన ఘటన పై సమగ్ర విచారణ జరిపించాలి

సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డిమాండ్ ?



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**

చింతకాని మండల కేంద్రం, లో ఉన్న వైన్ షాపు లో దుర్గారావు అనే వ్యక్తి చనిపోయిన తీరుపై ప్రజల్లో అనేక అనుమానాలు కలిగిస్తుంది ఈ మరణం పై సమగ్ర విచారణ జరిపించాలని
సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ
వైరా సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి
ఎస్.కె ఖాసిం
అధికారులకు విజ్ఞప్తి చేశారు,

పగలు రాత్రి తేడా లేకుండా మండల కేంద్రం, గ్రామాల లో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు పెట్టి అధిక ధరలకు మద్యం విక్రయిస్తూ కోట్ల రూపాయలను ప్రజల నుండి గుంజి అక్రమ ధనార్జనకు పాల్పడుతున్నారు హోల్ సేల్ రిటైల్ కౌంటర్లు పెట్టి నిత్యవసర సరుకులు అమ్మినట్లు అమ్ముతున్నారు తక్షణమే ఆ వైన్ షాప్ మూసివేయాలని, దాని లైసెన్స్ ని కూడా రద్దు చేయాలని, దుర్గారావు మరణానికి ఆ వైన్ షాప్ యజమాని కారణమా, సిండికేట్ ముఠా కారణమా, అనే విషయాలను సమగ్రంగా దర్యాప్తు చేసి వారిపై బి.ఎన్.ఎస్ సెక్షన్ 100,102 103 కింద ముందుగా మర్డర్ నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నాం తక్షణమే వారిని అరెస్టు చేయాలని కోరుతున్నాం

దుర్గారావు వృత్తిపై పోలీసులు తక్షణమే తగు చర్యలు చేపట్టాలని, దానిపై లోతుగా విచారణ జరిపించాలని వైన్ షాపులో తాగిన వారు గంటల తరబడి ఉండటం వలన తరచు కొట్లాటలు గొడవలు జరుగుతున్నాయని గతంలో అనేక ఆరోపణలు ఉన్నాయి, ఈ మొత్తం వ్యవహారంపై ఉన్నత అధికారులు కలగజేసుకొని తగు చర్యలు తీసుకోవాలి పోలీస్ కమిషనర్ ఖమ్మం సిపి" గారు ప్రత్యేక దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాం ,, దుర్గారావు కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాం

# 1000 రోజుల కాంగ్రెస్ పాలనలో కంపుకొడుతున్న గ్రామాలు....

- **గత కేసీఆర్ పాలనలో అభివృద్ధి జరగని పల్లె లేదు, సంక్షేమందని ఇల్లు లేదు..**
- **1000 రోజుల కాంగ్రెస్ విఫల పాలనలో పల్లెల విధ్వంసం, పడకేసిన పారిశుధ్యం పై భారీ ర్యాలీ నిర్వహించి,ధర్నా చేసి, నిరసన తెలిపిన మాజీ జడ్పీటీసీ,బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి**
- **బాసు శ్యామల హనుమంతు నాయుడు**



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :** ఈరోజు గద్వాల నియోజకవర్గం గట్టు మండలంలోని గట్టు,రాయపురం,గ్రామాల్లో 1000 రోజుల కాంగ్రెస్ వైఫల్య పాలనలో... పల్లెల విధ్వంసం, పడకేసిన పారిశుద్యానికి నిరసనగా...బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బాసు హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో గ్రామాల్లో పారిశుద్ధ్యం పనులలో పాల్గొని, గట్టులో భారీ ర్యాలీ నిర్వహించి,పంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నా చేసి,కాంగ్రెస్ ప్రభుత్వం పై పెద్ద ఎత్తున నిరసన తెలిపారు... అంతక ముందు,రాయపురం గ్రామం నుంచి గట్టు వరకు బాసు హనుమంతు నాయుడు ని పార్టీ నాయకులు,భారీ బైక్ ర్యాలీతో పెద్ద ఎత్తున స్వాగతం పలికారు....

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 1000 రోజుల పాలనలో నియోజకవర్గంలోనీ గ్రామాలలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారిందని బాసు హనుమంతు నాయుడు గారు విమర్శించారు. ప్రజాపాలన పేరుతో గ్రామాల పాలన గాలికొదిలేశారని ధ్వజమెత్తారు. జిల్లాలో పారిశుధ్యం పడకేయడం, పల్లెల విధ్వంసం పై ఆయన మండిపడ్డారు..నియోజకవర్గంలోని చాలా గ్రామాల్లో పారిశుద్ధ్యం మరియు ఇతర ప్రాథమిక సేవలకు అవసరమైన నిధులను విడుదల చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బాసు హనుమంతు నాయుడు విమర్శించారు.నిధుల కొరత - పడకేసిన పారిశుధ్యం గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం నుండి సకాలంలో నిధులు విడుదల కాకపోవడంతో పల్లెల్లో పారిశుద్ధ్య నిర్వహణ పూర్తిగా స్తంభించిపోయిందని ఆరోపించారు..నిధుల లేమి కారణంగా గ్రామ పంచాయతీ సిబ్బందికి వేతనాలు అందడం లేదని, తద్వారా చెత్త సేకరణ, మురుగు కాలువల శుభ్రత వంటి పనులు నిలిచిపోయి పల్లెల్లో రోగాలు ప్రబలే ప్రమాదం ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కనీసం కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామ పంచాయితీలో ట్రాక్టర్లకు డీజిల్ లేక మూలన పడేసిన పరిస్థితి ఏర్పడిందని ధ్వజమెత్తారు...గ్రామాలలోని వీధులను శుభ్రం చేయించాలని,వీధి దీపాలను అమర్చాలని,పల్లెల పెండింగ్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని,పంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు..రేవంత్ రెడ్డి పోవాలి, మళ్ళీ కేసీఆర్ రావాలి అని పల్లెలు నినదిస్తున్నరు అని అన్నారు....

గత ప్రభుత్వంలో కెసిఆర్ గ్రామాల పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించారు అని ఆయన గుర్తు చేశారు... గ్రామంలోని పల్లె ప్రకృతి వనం,డంపింగ్ యార్డుఇలాంటి ఎన్నో పథకాలను తెచ్చి గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దారని కొనియాడారు...

ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు,జి.రాఘవేంద్ర రెడ్డి,ప్రతాప్, చక్రిధర్ రెడ్డి,సర్పంచులు తిమ్మప్ప,సాకి డేవిడ్, తిమ్మప్ప,లోకేష్,మాజీ ఎంపీటీసీ ఎస్.మహేశ్వరి రాము నాయుడు,లక్ష్మీ,రోల్లి రేణుకమ్మ కృష్ణ, కంగారు తిమ్మప్ప,సోమశేఖర్ రెడ్డి,ఆంజనేయులు,బాసు గోపాల్, జాంపల్లి భరత్ సింహారెడ్డి,శేఖర్ నాయుడు,అంజి,నాగరాజు, బాబు,బొజ్జయ్య నాయుడ్,తీం వెంకటేష్, యు.తిరుమలేష్,నాగరాజు,కృష్ణారెడ్డి,మాలిక్,రాము,ఇంజన్న, రమేష్, సిద్దు,తిమ్మన్న,వెంకటేష్,రవి,మరియు పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు......

# ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలలో పాల్గొన్న బండ్ల సాయి సాకేత్ రెడ్డి

**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల** ఈరోజు గద్వాల నియోజకవర్గం
పలు గ్రామాలలో ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి హాజరయ్యారు.

ఎమ్మెల్యే తనయుడిని లబ్ధిదారులు శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు.

ఎమ్మెల్యే తనయుడు మాట్లాడుతూ ....

నూతన ఇందిరమ్మ ఇల్లు ను ప్రారంభించి లబ్ధిదారులకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్లు చేపట్టిన పథకం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి కావడం లబ్ధిదారులు నూతన గృహప్రవేశం చేయడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరు పేదలైన ప్రజలకు ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయించి వారికి విడతల వారీగా వారి ఖాతాలలో డబ్బులను ఐదు లక్షల రూపాయలను జమ చేయడం జరిగిందని. వాటికి తోడుగా లబ్ధిదారులు మరికొంత డబ్బులను ఖర్చు చేసి ఇంటిని అన్ని వసతులతో ఏర్పాటు చేసుకోవడం జరుగుతున్నదని ఇది చాల అనందంగా ఉందని తెలిపారు .

ప్రజలు ఎవరు కూడా ఆందోళన అపోహాలు పడాల్సిన అవసరం లేదు ఇల్లు కట్టించుకుంటే డబ్బులు రావని అపోహాలు వద్దు ఇల్లు రానివారికి ఎవరు కూడా అపోహ పడవద్దండి. రెండో విడతలో కూడా అర్హులైన లబ్ధిదారులకు మంజూరు అయ్యే విదంగా కృషి చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# నేడు అడవిలో వెలసిన శ్రీ అంబురామేశ్వరుడి జాతర ఉత్సవాలు

- **నేడు శ్రావణమాసం చివరి సోమవారం ఘనంగా జరుగనున్న జాతర ఉత్సవాలు**
- **కర్ణాటకతో పాటు వివిధ ప్రాంతాల నుంచి భారీగా తరలివచ్చిన భక్తులు**
- **భక్తుల భద్రతకు పటిష్ట పోలీసు బందోబస్తు**
- **పెద్దేముల్ ఎస్ఐ ఎం.ప్రశాంత్ వర్ధన్**

**సికే న్యూస్ పెద్దేముల్ ప్రతినిధి , సెప్టెంబర్ 06:** వికారాబాద్ జిల్లాలో విశేష ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగిన శ్రీ అంబురామేశ్వర స్వామి జాతర ఉత్సవాలు నేడు శ్రావణమాసం చివరి సోమవారం సందర్భంగా వైభవంగా జరుగనున్నాయి.తాండూరు నియోజకవర్గం పెద్దేముల్ మండల పరిధిలోని తట్టేపల్లి, పాషాపూర్ గ్రామాల మధ్య దట్టమైన అటవీ ప్రాంతంలో ప్రకృతి ఒడిలో కొలువుదీరిన స్వామివారి ఆలయం భక్తులతో కిటకిటలాడనుంది.
జాతరను పురస్కరించుకుని ఆలయ కమిటీ పెద్దలు, సభ్యులు, గ్రామస్తులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.తెల్లవారుజాము నుంచే వివిధ ప్రాంతాల నుంచి భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తారు.ఆలయ పరిసరాలు భక్తుల రాకతో ఆధ్యాత్మిక సందడిని సంతరించుకున్నాయి.

### త్రేతాయుగం నాటి ఆలయంగా విశ్వాసం

అడవుల్లో ఆహ్లాదకరమైన ప్రకృతి వాతావరణంలో వెలసిన శ్రీ అంబురామేశ్వర స్వామి ఆలయానికి ఎంతో ప్రాచీన చరిత్ర ఉందని స్థానిక భక్తులు విశ్వసిస్తారు.త్రేతాయుగం నాటి ఆలయంగా భావించే ఈ క్షేత్రంలో స్వామివారిని భక్తిశ్రద్ధలతో కొలిస్తే కోరిన కోర్కెలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం.దీంతో ఏటా శ్రావణమాసం చివరి సోమవారం నిర్వహించే జాతరకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు.

### నేడు జాతరకు కర్ణాటక నుంచి భారీగా భక్తుల రాక

జాతరకు తాండూరు, వికారాబాద్, జహీరాబాద్ ప్రాంతాలతో పాటు కర్ణాటక రాష్ట్రంలోని గుల్బర్గా, చించోలి, బీదర్, కుంచారం, షాదీపూర్ తదితర ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివస్తారు. ఉదయం నుంచే ఆలయ పరిసరాల్లో భక్తుల సందడి నెలకొంది.

### పల్లకీ సేవతో ప్రారంభమైన ఉత్సవాలు

జాతరలో భాగంగా ఆదివారం రాత్రి తట్టేపల్లి గ్రామం నుంచి స్వామివారిని పల్లకిలో ఆలయం వరకు భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా తీసుకెళ్లారు.నేడు సోమవారం ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నారు.భక్తులకు స్వామివారి దర్శనం కల్పించడంతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు.సాయంత్రం స్వామివారిని తిరిగి తట్టేపల్లి గ్రామానికి తీసుకురావడంతో ప్రధాన జాతర ముగియనుంది. అనంతరం తట్టేపల్లి గ్రామంలో దుకాణ సముదాయాలతో మరో జాతర నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోంది.జాతర సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తుల కోసం అన్నదాన కార్యక్రమం కొనసాగుతోంది.వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారి దర్శనం అనంతరం అన్నప్రసాదాన్ని స్వీకరిస్తారు.భజనలు, పూజలు, అభిషేకాలతో ఆలయ పరిసరాలు భక్తి పారవశ్యంతో నిండిపోయాయి.



### ఐదు ఆకుల పుండీకూరకు ప్రత్యేక గుర్తింపు

అంబురామేశ్వర స్వామి ఆలయ పరిసరాల్లో సహజసిద్ధంగా లభించే ఐదు ఆకుల పుండీకూరకు కూడా ప్రత్యేక గుర్తింపు ఉంది. ఈ కూరను వంట చేసుకుని తింటే స్వామివారి కృపతో ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలుగుతాయని స్థానిక భక్తుల విశ్వాసం.ఈ కూర విత్తనాలను ఇతర ప్రాంతాల్లో పెంచేందుకు ప్రయత్నించినా అక్కడ మొలకెత్తలేదని స్థానికులు చెబుతున్నారు.

### పటిష్ట పోలీసు బందోబస్తు : ఎస్ఐ ప్రశాంత్ వర్ధన్

జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఆలయ పరిసరాల్లో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు పెద్దేముల్ ఎస్ఐ ఎం.ప్రశాంత్ వర్ధన్ తెలిపారు. దట్టమైన అటవీ ప్రాంతంలో జాతర నిర్వహిస్తున్నందున భక్తుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు.
ఆలయ పరిసరాల్లో మద్యం విక్రయాలు, బెల్ట్ షాపులు నిర్వహించడం పూర్తిగా నిషేధమని, ఎవరైనా చట్టవిరుద్ధంగా మద్యం విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జాతర ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు భక్తులు, ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు పోలీసులకు సహకరించాలని కోరారు.

### భక్తుల రాకతో పండుగ వాతావరణం

శ్రావణమాసం చివరి సోమవారం సందర్భంగా జరుగుతున్న అంబురామేశ్వర స్వామి జాతరతో తట్టేపల్లి, పాషాపూర్ గ్రామాల పరిసరాలు ఆధ్యాత్మిక సందడితో నిండిపోనున్నాయి భక్తుల రాకతో అడవీ ప్రాంతం పండుగ వాతావరణాన్ని తలపిస్తోంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షించనున్నారు.